ఋషి

ధర్మం కోసం అక్షర తపస్సు తెలుగు దినపత్రిక

శుక్రవారం
FRIDAY
13.12.2024
సంచిక: 113
సంపుటి: 16
వెల రూ.6.00
పేజీలు: 8
PAGES: 8
హైదరాబాద్
HYDERABAD

సమగ్ర కథనాలు, ఈ పేపర్ కోసం స్కాన్ చేయండి

Published From HYDERABAD || www.rhushinews.com facebook: rhushinews twitter: rhushinews instagram: rhushinews

శ్రీకృష్ణుడి మాట

పొగ వల్ల అగ్ని, మురికి వల్ల అద్దం, మావి వల్ల శిశువు ఎలా కప్పబడి ఉన్నదో.. కామం వల్ల జ్ఞానం కప్పబడి ఉంది.

ముహూర్తం

శుక్రవారం శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు మార్గశిర మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:41 సూర్యాస్తమయం - సా. 5:39 తిథిజి త్రయోదశి రా. 7:40 వరకు సంస్కృత వారం భృగు వాసరః నక్షత్రం భరణి ఉ. 7:49 వరకు యోగం శివ ఉ. 11:47 వరకు కరణం కౌలవ ఉ. 9:03 వరకు తైతుల రా. 7:40 వరకు వర్జ్యం రా. 8:32 నుండి రా. 10:00 వరకు దుర్ముహూర్తం ఉ. 8:53 నుండి ఉ. 9:36 వరకు మ. 12:32 నుండి మ. 1:16 వరకు రాహుకాలం ఉ. 10:48 నుండి మ. 12:10 వరకు యమగండం మ. 2:55 నుండి సా. 4:17 వరకు గుళికాకాలం ఉ. 8:03 నుండి ఉ. 9:25 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:05 నుండి తె. 5:53 వరకు అమృత ఘడియలు తె. 3:36 నుండి తె. 5:03 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:48 నుండి మ. 12:32 వరకు గమనిక: "ం" అనగా మరుసటి రోజున

తెలంగాణ సంస్కృతిపై దాడి

బతుకమ్మ మాయం.. జానపదం కనుమరుగు

కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు

కరీనగరం, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): తెలంగాణలో సంస్కృతిపై దాడి జరుగుతోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎక్స్ వేదికగా సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ మాయమైందని, బతుకమ్మ మన పండుగే కాదన్న ప్రచారం మొదలైందని, తెలంగాణ వేదుకలో జానపదం కనుమరుగైతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బాసరలో లడ్డూలు అందకుండా పోతున్నయని, కొమురవెల్లి ప్రసాదంలో నాణ్యత లేకుండా పోతుందని, వేములవాడలో మొక్కులు చెల్లించే కోడెలు మాయమైతున్నాయని, పండుగల మీద ఆంక్షలు పెరుగుతున్నాయని, ఎక్కడపడితే అక్కడ ఆలయాలపై దాడులు జరుగుతున్నయని విమర్శించారు. ఆయా ఘటనలకు తరువాయి 2 వ పేజీలో...

జమిలికి పై

వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం

పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు సిద్ధమైన కేంద్రం

న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్.. పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లి ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది.

జమిలిపై వివరణాత్మక కథనం.. 'కురుక్షేత్రం' పేజీలో..



ప్రపంచ చెస్ చాంపియన్.. గుకేశ్

అతి పిన్న వయసులోనే ప్రపంచ చెస్ చాంపియన్‌గా దొమ్మరాజు గుకేశ్ రికార్డు సృష్టించాడు. 18 ఏళ్ల వయసులోనే ఫిడె ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ సొంతం చేసుకున్నాడు. డిఫెండింగ్ చాంపియన్ అయిన చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో జరిగిన తుది పోరులో గుకేశ్ విజేతగా నిలిచాడు.

సింగపూర్, డిసెంబర్ 12: గురువారం జరిగిన 14వ రౌండ్ (చివరి క్లాసిక్‌ల్ గేమ్)లో డింగ్ 6.5 పాయింట్లు సాధించగా, గుకేశ్ 7.5 పాయింట్లు సాధించాడు. విశ్వనాథ్ ఆనంద్ (2012) తర్వాత ప్రపంచ చెస్ చాపియన్‌షిప్ టైటిల్ గెలుచుకున్న రెండో భారతీయుడిగా గుకేశ్ చరిత్ర సృష్టించాడు. సింగపూర్‌లో జరిగిన ఫిడే ప్రపంచ చాంపియన్‌షిప్ పోటీలో డింగ్ లిరెన్, గుకేశ్ మధ్య గట్టి పోటీనే జరిగింది. వీరిద్దరి మధ్య బుధవారం జరిగిన 13వ రౌండ్‌లోనే ఫలితం తేలాల్సి ఉంది. కానీ ఇద్దరూ ఒకరి ఎత్తులను మరొకరు చిత్తు చేస్తూ దాదాపు 5 గంటల పాటు ఉత్కంఠగా పోటీ పడ్డారు. అయినప్పటికీ తరువాయి 2 వ పేజీలో...

రైతుకు బేడీలు వేయడం అమానవీయం

రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనం

లగచర్ల రైతులకు అండగా ఉంటాం

గవర్నర్ కూడా విచారణకు ఆదేశించాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): గుండెపోటుకు గురయిన లగచర్ల గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు నిన్న గుండెల్లో నొప్పి వస్తే.. వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబ సభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ఆస్పత్రికి తరలించకుండా.. చికిత్స అందించకుండా అమానవీయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్ గుండెపోటుకు గురవగా అతడిని బేడీలతోనే ఆస్పత్రికి తరువాయి 2 వ పేజీలో...

3

ఛతీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

12మంది మావోయిస్టులు మృతి

Integrated Land Records Management System DHARANI

3

ధరణి సేవలు

తాత్కాలికంగా నిలిపివేత

డేటాబేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా నిలుపుదల

డిసెంబర్ 16వరకు సేవలకు అంతరాయం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

3

పార్టీ కోసం పనిచేసిన వారిని పట్టించుకోరా?

మాకు సమాచారం ఇవ్వకుండానే ఫైనల్ చేస్తారా?

సొంత పార్టీ నేతలపై జగ్గారెడ్డి ఆగ్రహం

సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ!

ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ హైకమాండ్

ఢిల్లీలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి

రాహుల్‌గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చ

క్యాబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం

హైదరాబాద్,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సహా మరో 11 మంది మంత్రులతోనే రేవంత్ సర్కార్ నడుస్తోంది. ఇంకా మరో ఆరుగురికి కేబినెట్‌లో అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతీ సారి క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని బాగా ప్రచారం జరిగింది. కానీ ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ హైకమాండ్ ఆదిశగా అడుగులు లేయలేదు. కొత్త యేడాదిలో సరికొత్త జోష్‌తో తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిస్తానని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం ప్రకటనకు తగినట్టుగానే సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై తరువాయి 2 వ పేజీలో...

ఇలాంటి చర్యలు సహించం

లగచర్ల రైతుకు బేడీలు ఘటనపై సీఎం ఆగ్రహం

బేడీలతోనే లగచర్ల రైతు ఆస్పత్రికి తరలింపు

తెలంగాణ పోలీసులు మరో దారుణం

హైదరాబాద్,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): తెలంగాణలో లగచర్ల రైతుల పోరాటం తీవ్ర రాజకీయ పరిణామాలకు దారి తీసిన విషయం తెలిసిందే. అయితే అధికారులపై దాడికి పాల్పడ్డారనే ఆరోపణలతో ఆ గ్రామ రైతులను అరెస్ట్ చేసి జైలులో ఉంచిన విషయం తెలిసిందే. వారికి సంబంధించి కేసు విచారణలో ఉంది. అయితే దాడి నెపంతో అమాయక రైతులపై పోలీసులు క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికే లగచర్లలో బీభత్సం సృష్టించిన పోలీసులు తాజాగా మరో దారుణానికి పాల్పడ్డారు. అనారోగ్యానికి గురయిన లగచర్ల రైతును బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం సంచలనంగా మారింది. పోలీసుల చర్య రాజకీయ దుమారం రేపింది. ఆ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేయగా.. ప్రతిపక్షాలు తరువాయి 2 వ పేజీలో...

జర్నలిస్ట్‌ను నేను కొట్టడం తప్పే

మీడియాపై దాడి చేయాలని అనుకోలేదు

ఆరోజు చీకట్లో ఈ ఘటన జరిగింది

జర్నలిస్ట్‌కి తగిలిన దెబ్బకు బాధపడుతున్నా

మరో ఆడియో వదిలిన మోహన్ బాబు

3

ఋషి దినపత్రిక కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా పనిచేయుటకు మండలాల వారీగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్న యువకులు 9666711515 నంబర్‌కు వాట్సాప్ ద్వారా, rhushinews@gmail.com మెయిల్‌కు బయో డేటా పంపగలరు.

తెలంగాణ సంస్కృతిపై దాడి

మొదటి పేజీ తరువాయి

సంబంధించిన ఫోటోలను సంజయ్ తన ట్వీట్‌లో పోస్టు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. సంస్కృతిపై జరుగుతున్న దాడులను, ఆయా ఘటనలను చూసీచూడనట్టు వదిలేస్తోందా? లేక, ప్రభుత్వమే ఈ సాంస్కృతిక దాడిని చేయిస్తోందా? అని నిలదీశారు.

సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ!

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఫోకస్ పెట్టింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం ఢిల్లీకి చేరింది. కేబినెట్‌లో కొత్త ముఖాల జాబితా షార్ట్ లిస్ట్ చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో అధిష్టానం ముందు ఉంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించారు. తమ అనుచరులకు కేబినెట్ బెర్తులు ఇవ్వాలని అటు రేవంత్ రెడ్డి, ఇటు భట్టి విక్రమార్క పార్టీ హైకమాండ్‌కి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.. అయితే.. దీనిపై మళ్లీ రాహుల్ గాంధీతో చర్చించి ఫైనల్ గా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.. సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 11 మంది మంత్రులు ఉండగా ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మాత్రం ప్రాతినిధ్యం దక్కలేదు. ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం ఇంకా ఆరుగురు కొత్త వారికి కేబినెట్‌లో చోటుకి అవకాశం ఉంది. దీంతో కచ్చితంగా ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల వారికి కేబినెట్ విస్తరణలో బెర్త్ కచ్చితంగా దక్కే అవకాశం ఉంది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులతో పాటు మిగిలిన మరో రెండు పదవులు ఎవరికి ఏ జిల్లాకు దక్కుతాయనే ఉత్కంఠ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. అయితే.. కేబినెట్ విస్తరణలో మిగిలిన మంత్రి పదవుల భర్తీతో పాటు ఇప్పుడు మంత్రులకు ఉన్న శాఖలు మార్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కేబినెట్ విస్తరణతో పాటు ఇప్పటికీ ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పోస్టులను కూడా భర్తీ చేస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సీఎం, డిప్యూటీ సీఎం ఢిల్లీ టూర్ నేపథ్యంలో సంక్రాంతి నుంచి పూర్తి సైన్యంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన పరుగులు పెట్టించనున్నారని కాంగ్రెస్‌లో జోష్ కనిపిస్తోంది..

ఇలాంటి చర్యలు సహించం

మొదటి పేజీ తరువాయి

మండిపడుతుండడంతో ముఖ్యమంత్రి స్పందించి సంబంధిత పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలోని రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటుపై తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన సమయంలో అధికారులను ఘెరావ్ చేశారు. అధికారులపై దాడికి పాల్పడ్డారనే కారణంతో అమాయక రైతులను అరెస్ట్ చేశారు. కొందరు సంగారెడ్డి రెడ్డి జైలులో ఉండగా.. మరికొందరు ఇతర జైళ్లల్లో ఉన్నారు. తాజాగా అరెస్టయిన రైతుల్లో ఇద్దరు అనారోగ్యానికి గురయ్యారు. సంగారెడ్డి జైల్లో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్‌కు గుండె నొప్పి వస్తే ఆ సమాచారం బయటకు రాకుండానివ్వకుండా ఆస్పత్రికి తరలించారు. లగచర్ల రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను సీఎం ఆరా తీశారని సమాచారం. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని అధికారులను నిలదీసినట్లు తెలుస్తోంది. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారని సీఎంఓ వర్గాలు వెల్లడించాయి.

ప్రపంచ చెస్ చాంపియన్.. గుకేశ్

మొదటి పేజీ తరువాయి

ఇద్దరూ చెరో 6.5 పాయింట్లతో సమానంగా పోటీ పడ్డారు. దీంతో 68 ఎత్తుల తర్వాత ఇద్దరు ఆటగాళ్లు ఫలితం తేలకుండానే గేమ్ ముగించేందుకు అంగీకరించారు. ఇవాళ జరిగిన చివరి క్లాసికల్ గేమ్‌లో డింగ్ లిరెన్ 6.5 పాయింట్లు సాధించగా.. గుకేశ్ 7.5 పాయింట్లు స్కోర్ చేసి విజేతగా నిలిచాడు. గుకేశ్ పెరిగింది తమిళనాడులోని చెన్నైలో. అతని స్వస్థలం ఏపీలోని తూర్పు గోదావరి జిల్లా. గుకేశ్ తండ్రి రజినీకాంత్ సర్జన్. ఏడేళ్ల వయసులోనే గుకేశ్ చెస్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. ఇప్పటికే ఏషియన్ చెస్ ఫెడరేషన్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ 2023గా రికార్డు సృష్టించాడు. ఈ క్షణం కోసం తాను పదేళ్లుగా కలలు కన్నానని గుకేశ్ అన్నాడు. తన కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నాడు. ఈ విజయాన్ని తాను ఊహించలేదని, ఈ ఘనత సాధించగానే భావోద్వేగానికి లోనయ్యానన్నాడు. తన దృష్టిలో లిరెన్ నిజమైన ప్రపంచ ఛాంపియన్ అని పేర్కొన్నాడు. లిరెన్‌కు అతను ధన్యవాదాలు తెలిపాడు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచిన గుకేశ్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఎక్స్ వేదికగా వారు ట్వీట్ చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలిచినందుకు గుకేశ్‌కు హృదయపూర్వక అభినందనలు.. మన దేశం గర్వపడేలా చేశారంటూ రాష్ట్రపతి ట్వీట్ చేశారు. గుకేశ్ విజయం చారిత్రాత్మకమైనది.. ఎంతోమంది యువతకు ప్రేరణనిచ్చేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గుకేశ్ అద్భుతమైన విజయం సాధించారని ప్రశంసించారు. అతడి అసమాన ప్రతిభ, కృషి, సంకల్పాల ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. ఈ విజయం చెస్ చరిత్రలో గుకేశ్ పేరును సుస్థిరం చేయడమే కాకుండా లక్షలాది మంది యువతకు గొప్ప కలలు కనేందుకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. కాగా, చెస్‌కు, భారత్‌కు, దబ్ల్యూసీఏకు, తనకూ ఇది గర్వించదగ్గ విషయమని విశ్వనాథన్ ఆనంద్ పేర్కొన్నారు.

రైతుకు బేడీలు వేయడం అమానవీయం

మొదటి పేజీ తరువాయి

తరలించడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఖండిస్తూ హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఉన్న తన నివాసంలో కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ రైతులను మోసం చేస్తోందని.. బేడీలు వేసి అవమానించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా లగచర్ల రైతులకు తాము అండగా ఉంటామని ప్రకటించారు. 'హీర్యా నాయక్‌తో పాటు లగచర్ల రైతులు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం బాగాలేదని.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి' అని కేటీఆర్ వివరించారు. రైతుబిడ్డకు బేడీలు వేసి అన్యాయంగా.. అమానవీయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకువచ్చింది. స్ట్రెచర్‌పై.. అంబులెన్స్‌లో తీసుకురావాల్సిన మనిషిని బేడీలు వేసి తీసుకువచ్చారు. ఇంతటి దుర్మార్గమైన అమానవీయమైన ప్రవర్తన క్షమార్హం కాదు' అని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. 'ఇలా చేయడం రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే. కొత్త క్రిమినల్ చట్టం బీఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా.. పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రావెల్స్ ఖైదీల హక్కులను హరించడమే' అని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. 'హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలి. గవర్నర్ కూడా ఈ అంశంపై విచారణకు ఆదేశించాలి' అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 'రైతులను వేధిస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం జైపూర్‌లో విందులు.. వినోదాలలో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారు. కానీ తెలంగాణ గిరిజన రైతులు మాత్రం జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి హృదయం ఉంటే గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే కేసులు రద్దు చేయాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 'మేము చెప్పిందే నడవాలని అహంకారంతో రేవంత్ రెడ్డి ఆయన సోదరులు గిరిజన రైతన్నల ప్రాణాలు తీస్తున్నారు' అని ఆరోపించారు. 'నా మాట వినలేదు అనే ఏకైక కారణంతోనే లగచర్ల రైతులపై రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నా రు' ని తెలిపారు. బేషజాలకు పోకుండా గిరిజన రైతులపై అక్రమ కేసులను వెనక్కి తీసుకొని జైలు నుంచి విడిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. 'రేవంత్ రెడ్డి మాత్రం కక్షపూరితంగా రైతులపై కేసులు పెట్టించారు. ఆయన అహంకారం దెబ్బతిన్నదని, ప్రతిష్టకు తీసుకొని అదే రోజు 17 మంది రైతన్నలను అరెస్ట్ చేయించారు' అని గుర్తుచేశారు. అదుపులోకి తీసుకున్న రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ టార్చర్ చేశారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

ఏపీలో చాలా మంది
అనర్హులకు పెన్షన్

అనర్హుల నుంచి పెన్షన్ రికవరీ చేయండి

ఏపీ సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు

అమరావతి,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): ఏపీలో పెన్షన్ అణుబాంబు పేలేలా కనిపిస్తోంది. ప్రభుత్వం పెన్షన్ విషయంలో చాలా సీరియస్‌గా ఉంది. అనర్హులను పెన్షనర్ల జాబితా నుంచి తొలగించడమే కాదు.. వారికి ఇచ్చిన పెన్షన్ డబ్బులను కూడా వెనక్కి తీసుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. దీనికి సంబంధించి సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో చాలా మంది అనర్హులు పెన్షన్ తీసుకుంటున్నారన్న చంద్రబాబు.. ఇందుకోసం బోగస్ సర్టిఫికెట్లు ఇచ్చారనీ, ఇలాంటి సర్టిఫికెట్లతో పెన్షనర్లుగా జాబితాలో చేరి, అక్రమంగా పెన్షన్ మనీ పొందుతున్నారని అన్నారు. ఇలాంటి వాళ్లందరి దగ్గరా పెన్షన్ మనీని రికవరీ చెయ్యాలని అధికారులకు చెప్పారు. సీఎం చంద్రబాబు మరో మాట కూడా అన్నారు. బోగస్ సర్టిఫికెట్లు ఇచ్చిన డాక్టర్లపై చట్టపరంగా చర్యలు (ప్రాసిక్యూట్) తీసుకోవాలి అని అన్నారు. ప్రత్యేకంగా కొన్ని ఆస్పత్రుల నుంచే బోగస్ సర్టిఫికెట్లు వస్తున్నాయన్న చంద్రబాబు.. అలాంటి ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. మెడికల్ బోర్డుల నుంచి బోగస్ సమర్టిఫికెట్లు ఇస్తున్నార న్న చంద్రబాబు.. ఈ మొత్తం వ్యవస్థను సరిచెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనర్హులైన పెన్షనర్లను గుర్తిస్తుంది. వారిని పెన్షనర్ల జాబితా నుంచి తొలగిస్తుంది. ఈ కార్యక్రమం మార్చి 31, 2025 నాటికి పూర్తవుతుంది. ఇలా అనర్హులై, బోగస్ సర్టిఫికెట్లు సమర్పించి పెన్షన్ పొందిన వారిని గుర్తించడమే కాదు.. వారు తిరిగి ఆ పెన్షన్ మనీని చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించే అవకాశాలు ఉన్నాయి. అందువల్ల అనర్హులకు ఇకపై టెన్షన్ తప్పదు. వారు తిరిగి మనీ చెల్లించాలంటే.. వారికి ఎక్కడి నుంచి వస్తుంది? ఇది పెద్ద దుమారం రేగేలా ఉంది. అనర్హులు.. బోగస్ సర్టిఫికెట్లు ఇస్తే.. మరి అధికారులు ఎలా ఆమోదించారు? ఆ సర్టిఫికెట్లను పరిశీలించి, అవి బోగస్‌వి అని ఎందుకు గుర్తించలేదు? అధికారులు చేసిన తప్పు వల్ల.. ఇప్పుడు అనర్హులు పెన్షన్ పొందుతున్నట్లు అవుతోంది. ఇప్పుడు వారి నుంచి మనీ రికవరీ చెయ్యాలని ఆదేశిస్తే, అప్పుడు.. బోగస్ సర్టిఫికెట్లను ఆమోదించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే అధికారులు అనర్హులకు పెన్షన్లు ఇచ్చారని కూటమి ప్రభుత్వం అంటోంది. మరి అప్పటి అధికారులు ఎందుకు అనర్హులకు పెన్షన్ ఇచ్చారో, ఎందుకు అనర్హులను, అర్హులుగా గుర్తించారో చెప్పాలి. ఎందుకంటే.. ఇది పెద్ద స్కామ్ లాగా కనిపిస్తోంది. 63 లక్షల మందిలో ఎంత మంది అనర్హులు ఉన్నారో తేలాలి. వారికి ప్రతీ నెలా అక్రమంగా మనీ పోతున్నట్లే. అదంతా ప్రజల డబ్బు. అక్రమంగా, అన్యాయంగా అనర్హులకు ఇవ్వడం సరైనది కాదు. అయితే, అనర్హులను అర్హులుగా చేసిన పాపం అధికారులది. కాబట్టి.. అసలు తప్పంతా అధికారుల దగ్గరే ఉన్నట్లు లెక్క. చర్యలు తీసుకుంటే వారిపై తీసుకోవాలి. ప్రజలపై కాదనే వాదన ఉంది. మొత్తంగా పెన్షన్ల వ్యవహారం ఇప్పుడు ఏపీలో పెను దుమారం రేపుతోంది. జనవరిలో ఎంతమందికి పెన్షన్ వస్తుందో, ఎంతమందికి కట్ అవుతుందో అనేది హాట్ టాపిక్ అయ్యింది.



175 నియోజకవర్గాల్లో పరిశ్రమల ఏర్పాటు

యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయం: చంద్రబాబు

అమరావతి,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కలెక్టర్ల సమావేశం జరిగింది. ఇందులో భాగంగా పరిశ్రమల శాఖపై ఆ శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎంతమంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించారన్నది ముఖ్యమని వ్యాఖ్యానించారు. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాల్సి ఉందని వెల్లడించారు. భూసేకరణ సమయంలో స్థానిక రైతులను కూడా భాగస్వాములను చేయాలని సీఎం ఆదేశించారు. ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ, రామాయపట్నం వద్ద బీపీసీఎల్ రిఫైనరీ ఇలా వేర్వేరు పరిశ్రమలకు భూమి అవసరమని పేర్కొన్నారు. అమరావతి తరహాలోనే రైతులను పరిశ్రమలకు భూములిచ్చే అంశంలో భాగస్వాములను చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. వివిధ రంగాల్లో ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈలను ఎన్యుమరేషన్ చేయించే పని త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు. ఒక పరిశ్రమ తయారు చేసిన ఉత్పత్తి మరో పరిశ్రమకు ముడి సరుకు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ కూడా వేశారని మంత్రి లోకేష్ అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలోనూ చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ప్రతీ పెట్టుబడి విషయంలోనూ కలెక్టర్లు జాగ్రత్తగా డీల్ చేయాలన్నారు. ఆర్సెలార్ మిట్టల్‌కు ఎన్ఎండీసీ ముడి ఇనుము ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని.. పైప్ లైన్ ద్వారా ముడి ఇనుము ఖనిజం వచ్చేలా చేయాలని కోరుతున్నారని లోకేష్ తెలిపారు.ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం ఉక్కుమంత్రికి, ఎన్ఎండీసీకి స్వయంగా నేనే ఫోన్ చేసి ఫాలోఅప్ చేస్తున్నాని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

భారీ వర్షాలు.. జర జాగ్రత్త: హోంమంత్రి అనిత

అమరావతి,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కారణంగా రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. దీనిపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అనిత అధికారులను ఆదేశించారు. ఘాట్ రోడ్లు, కొండచరియలు ఉండే ప్రాంతాల్లో ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక సందేశాలు పంపాలని సూచించారు. కాగా, ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం రాగల 24 గంటల్లో బలహీనపడుతుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది.

లబ్ధిదారులకు సొంత జిల్లాల్లోనే ఇళ్ల స్థలాలు

హడ్కో నుంచి మరో రూ.12వేల కోట్ల రుణం

అమరావతిలో ఆర్5జోన్‌పై సీఆర్‌డిఏ కీలక ప్రకటన

అమరావతి,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): అమరావతిలో వైసీపీ ప్రభుత్వ హయంలో సీఆర్డిఏ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన ఆర్5 జోన్ పై కలెక్టర్ల సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్ స్పష్టత ఇచ్చారు. కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు వారి సొంత జిల్లాల్లోనే ఇంటి స్థలాలు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ఎన్జీర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు సహకరించాలని కోరారు. భూములను ఎంపిక చేస్తే సీఆర్డీఏ నిధులు సమకూరుస్తుందన్నారు. రాజధానికి సంబంధించిన 15 వేల కోట్ల రుణాన్ని ఆసియా అభివృద్ధి బ్యాంకు తమ బోర్డు మీటింగ్ లో క్లియర్ చేసిందని, డిసెంబరు 19 తేదీన ప్రపంచబ్యాంకు బోర్డు కూడా అమరావతి రుణంపై నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. జనవరి నాటికి 31 వేల కోట్ల రుణం అమరావతి నిర్మాణానికి అందుబాటులోకి వస్తుందన్నారు. జూన్ లో సీఎం చంద్రబాబు పర్యటన తర్వాత రాజధాని నిర్మాణంపై రోడ్ మ్యాప్ ఇచ్చారని, గడచిన మూడు నెలల్లో ధ్వంసమైన పరిస్థితుల్ని గాడిన పెట్టగలిగామన్నారు. గడచిన ఐదేళ్లలో పనులు ఆగిపోయాయి, చాలా మెటిరియల్ దొంగిలించారని వివరించారు. రహదారులను కూడా తవ్వేశారని, యంత్రాలు కూడా పాడైపోయాయని చెప్పారు. మొత్తంగా అంతా ధ్వంసమైన పరిస్థితి అక్కడి నుంచి మొదలు పెట్టి పునర్నిర్మాణం దిశగా అడుగులేస్తున్నట్లు వివరించారు. రాజధాని పునర్నిర్మాణంపై ఇంజనీర్లు, ఐఐటీ చెన్నై, హైదరాబాద్ నిపుణులతో అధ్యయనం చేయించి ఓ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామని, ఇప్పుడు కొత్త పనులు చేపట్టేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేయగలిగామన్నారు. రూ.20,500 కోట్ల పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి పాలనా అనుమతులు కూడా తీసుకున్నట్లు తెలిపారు. హడ్కో కూడా మరో రూ. 11 వేల కోట్లు కూడా రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందని మొత్తంగా 31 వేల కోట్ల రూపాయల మేర రుణం రాజధాని నిర్మాణాలకు అందుబాటులోకి వస్తుందన్నారు. కీలకమైన నిర్మాణాలతో పాటు రైతులకు ఇచ్చే ల్యాండ్ పూలింగ్ స్కీమ్ లే అవుట్ లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు కూడా ఈ నిధులతోనే పూర్తి చేస్తామన్నారు.

రాజధానికి ఏషియన్ బ్యాంకు నిధులు

వివిధ బ్యాంకుల నుంచి రూ. 15 వేల కోట్లు రుణాలు

వెసులుబాటు కల్పిస్తూ కేంద్ర బడ్జెట్‌లో ఆమోదం

అమరావతి,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): రాజధాని అభివృద్ధి కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు భారీగా నిధులు మంజూరు చేసింది. అమరావతిని గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి రుణం మంజూరు చేసినట్టు ఏడీబీ స్పష్టం చేసింది. మొత్తం 121.97 బిలియన్ల జపనీస్ యెన్‌లను మంజూరు చేసినట్టు ఏడీబీ వెల్లడించింది. రాజధాని నిర్మాణానికి నిధులను సమకూర్చుకునేం దుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నిధులు సమకూర్చుకునేందుకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో.. వివిధ బ్యాంకుల నుంచి రూ. 15 వేల కోట్లు రుణం తీసుకునేలా వెసులుబాటు కల్పిస్తూ.. కేంద్రం బడ్జెట్‌లో ఆమోదం తెలిపింది. 15,000 కోట్లలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ కలిసి రూ. 13,500 కోట్లను రుణంగా ఇస్తున్నాయి. మిగతా మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చనుంది. రూ. 13,500 కోట్ల రుణాన్ని ఐదేళ్లపాటు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఐదేళ్ల తర్వాత చెల్లింపు మొదలవుతుంది. ఆరు నెలలకు ఒక వాయిదా చొప్పున 23 సంవత్సరాలపాటు రుణం చెల్లించాలి. నిధులతో ప్రభుత్వం కీలక పనులు చేపట్టనుంది. అమరావతి ప్రాంతాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడానికి, ఆ ప్రాంత వాసుల జీవన ప్రమాణాలు పెంచడానికి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, ల్యాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చిన రైతులకు మేలు చేయడానికి, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఈ నిధులను ప్రభుత్వం వినియోగించ నుంది.ఈ రుణం మంజూరుపై ఏషియన్ డెవలప్‌మెం ట్ బ్యాంక్ ఇండియా కంట్రీ డైరెక్టర్ మియో ఓకా కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ ఫీల్డ్ నగరాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నట్టు వివరిం చారు. భవిష్యత్తులో ను మరిన్ని నగరాల అభివృద్ధి జరగబోతోందని.. వాటికి అమరావతి రోల్ మాడల్‌లో మారబోతోందని వ్యాఖ్యానించారు.గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా.. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. పచ్చని ప్రదేశాలు ఉండేలా చూస్తారు. నీరు, పారిశుద్ధ్య సేవలు, తక్కువ కార్బన్ రవాణా సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తారు. వరద ప్రమాదాలను తగ్గించడానికి డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరుస్తారు. పెట్టుబడిదారులను తీసుకురావడంలో ప్రభుత్వానికి మద్దతు ఇస్తారు.

ప్లాన్‌ను చూపించటానికే భిక్షగాడి హత్య

ఓంకార్ అక్కత్యాలు వెలుగులోకి

అమరావతి, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): తాను బెదిరించి లొంగదీసుకున్న మహిళతో ఆమె భర్తను హత్య చేయించేందుకు ఓ వైసీపీ నేత అమాయకుడైన ఓ భిక్షగాడిని హత్య చేశాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెంకు చెందిన ఆ పార్టీ నేత దేవరకొండ నాగేశ్వరరావు అలియాస్ ఓంకార్ సాగించిన అక్కత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇతని ఆరాచకాలపై బాధిత కుటుంబం ఈ నెల 2న గుంటూరు జిల్లా ఎస్పీని ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితులు ఫిర్యాదుతో నగరంపాలెం పోలీస్ స్టేషన్లో ఓ కేసు, మహిళా పోలీస్ స్టేషన్లో మరో కేసు నమోదు చేశారు. ఎస్సీ కార్యాలయాన్ని ఆశ్రయించిన తర్వాత కేసులైతే నమోదు చేశారు గానీ ఇంతవరకు నిందితుడిని అదుపులోకి తీసుకోలేదు. ఇప్పటికీ కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బాధిత కుటుంబం నిర్వహించే దుకాణం వద్ద, ఇంటి సమీపంలో రెకీ నిర్వహిస్తుండటంతో ఆ కుటుంబం హడలిపోతోంది. బాధిత మహిళ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలకలూరిపేట రోడ్డులో దుకాణం నిర్వాహకురాలిని లొంగదీసు కునేందుకుగానూ నిందితుడు నాగేశ్వరరావు తన అనుచరులతో మూడు దఫాలు దొంగతనాలు చేయించాడు. బాధిత మహిళ నగరంపాలెం స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసులు కూడా నమోదు చేశారు. కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఓ మహిళను లొంగదీసుని వారు ఏకాంతంగా ఉన్న సమయంలో తీసిన ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకొని ఆమెను బ్లాక్ మెయిల్ చేసి ఆమె ద్వారానే ఆమె భర్తను హత్య చేయించేందుకు ఆ వైసీపీ నేత కుట్ర పన్నాడు. ఇందుకు గానూ ఓ భిక్షగాడిని కడతేర్చాడు. భర్తను చంపకపోతే ఆమెను, ఆమె పిల్లల్ని చంపేస్తానంటూ బెదిరించాడు. ఎవరికి అనుమానం రాకుండా, చేతికి మట్టి అంటకుండా ఎలా చంపాలి అనేది ఆమెకు తెలియజెప్పడానికి ఏకంగా ఓ భిక్షగాడిని సైనెడ్ ఇచ్చి చంపేసినట్లు బాధిత మహిళ ఆరోపిస్తుంది. చిలకలూరిపేట వెళ్లే జాతీయ రహదారిపై కాటూరి మెడికల్ కళాశాల సమీపంలోని సర్వీసు రోడ్డులో ఓ భిక్షగాడు గోనె పట్టాలతో డేరా కట్టుకొని నివాసం ఉండేవాడు. దారిన వచ్చి పోయేవారు ఇచ్చే వాటితో కడుపు నింపుకునేవాడు. అయితే వైసీపీ నేత నాగేశ్వరరావు ఓ బంగారు షాపులో పనిచేసే వ్యక్తి వద్ద నుంచి సైనెడ్ తెప్పించి భిక్షగాడికి నీటిలో కలిపి తాగించాడు. దీంతో అతను చనిపోయాడు. ఈ మొత్తం వ్యవహారాన్ని తన సెల్ ఫోన్లో వీడియో తీసి ఆమెకు చూపించాడు. ఇదే విధంగా ఆమె భర్తను చంపాలని ఆమెను బెదిరించాడు. దీంతో భయపడిన మహిళ తన భర్తకు ఆహారంలో సైనెడ్ కలిపింది. అయితే ఆ ఆహారం నోట్లో పెట్టుకోగానే వికారంగా ఉండటంతో భర్త దానిని ఊసేశాడు. దీంతో ఏమాత్రం అనుమానం రాకుండా ఆమె వెంటనే ఆహార పదార్థాలను బయట పడేసింది. ఈ ప్రయత్నం విఫలం కావడంతో ఆ తర్వాత విజయవాడలో కుక్కలు పట్టుకునే వారి వద్ద నుంచి తీసుకొచ్చిన ఇంజక్షన్ ఆమెకు ఇచ్చి భర్త నిద్రపోయే సమయంలో చేయాలంటూ బెదిరించాడు. కానీ ఆమె ఇంజక్షన్ చేయలేకపోయింది. భర్తతో ద్విచక్ర వాహనంపై వచ

పొరపాట్లకు తావులేకుండా సర్వే

ఈనెల 31లోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి.. ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం

సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులకూ భాగస్వామ్యం

కలెక్టర్‌లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్

దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధింపు

హైదరాబాద్,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కలెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధించిన మంత్రి.. పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, సామాజిక సర్వే తదితర అంశాలపై సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి. ఈకార్యక్రమంలో సీఎం సలహాదారు, సీఎస్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31 లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి 500 మందికి ఒక సర్వేయర్‌ను నియమించుకోవాలన్నారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ముందు రోజు రాత్రే ప్రజలకు సమాచారం ఇవ్వాలని.. స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్లు ప్రణాళిక లు రూపొందించుకోవాలని ఆదేశించారు. దరఖాస్తూల విషయంలో పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్‌లు సమీక్షించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియని.. ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నట్లు కలెక్టర్లకు మంత్రి పొంగులేని సూచించారు.

ధరణి సేవలు తాత్కాలికంగా నిలిపివేత

డేటాబేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా నిలుపుదల

డిసెంబర్ 16వరకు సేవలకు అంతరాయం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): ధరణి పోర్టల్ సేవలకు సంబంధించి తెలంగాణ సర్కార్ కీలక అప్డేట్ ఇచ్చింది. డిసెంబర్ 16వ తేదీ వరకు పోర్టల్ సేవలు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని ఓ ప్రకటనలో పేర్కొంది. డేటాబేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 16వ తేదీ ఉదయం వరకు అప్ గ్రేడ్ ప్రక్రియ ముగిసే అవకాశం ఉంటుందని వివరించింది. ధరణి పోర్టల్ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసీకి అప్పగించిన సంగతి తెలిసిందే. ఇదే విషయంపై ఇటీవలే మీడియాతో మాట్లాడిన మంత్రి పొంగులేటి.. కీలక విషయాలను వెల్లడించారు. నిపుణుల కమిటీ రిపోర్టు ఆధారంగా ధరణి పోర్టల్ ను ఎలా ప్రక్షాళన చేయాలని చూస్తున్నామన్నారు. ప్రజలకు మంచి జరిగేలా ధరణి పోర్టల్ లో మార్పులు చేస్తామని చెప్పుకొచ్చారు. 2020 ఆర్వోఆర్ చట్టంలో లోపాలు సరిచేసి 2024 ఆర్వోఆర్ చట్టం తెస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని 9వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదిస్తామన్నారు. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్యులకు చాలా ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందన్నారు. అయితే రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి ఉండాలనేది స్థానికులు అభిప్రాయం అన్నారు.భూముల నిర్వహణకు సంబంధించి తెలంగాణలో కొత్త చట్టం రాబోతుంది. ఇప్పటికే 'ది తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్స్ బిల్-2024' ముసాయిదాను కూడా ప్రవేశపెట్టింది. ఈ బిల్లుపై ప్రజాభిప్రాయాలను సేకరించారు. ఇప్పుడు జరగబోయే%%.అసెంబ్లీ సమావేశాల్లో ఆర్వోఆర్ బిల్లు ప్రవేశపెట్టి%% ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. ఈ ముసాయిదా బిల్లు పేర్కొన్న వివరాల ప్రకారం%%.. ప్రతి భూకమతానికి తాత్కాలిక, శాశ్వత భూదార్ (ప్రత్యేక గుర్తింపు సంఖ్య) ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుత రికార్డులను పరిశీలించి తాత్కాలిక సంఖ్య ఇస్తారు. సర్వే చేసిన తర్వాత శాశ్వత భూదార్ కేటాయిస్తారు. 2020లో తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్ట ప్రకారం%%% చాలా ఇబ్బందులు ఉన్నాయి. అప్పీల్, రివిజన్ వ్యవస్థలు లేకపోవటంతో భూ యజమానులకు అనేక సమస్యలు ఏర్పడ్డాయి. కలెక్టర్లకు ఎక్కువ అధికారాలు ఉండటంతో క్షేత్రస్థాయిలోని అధికారులు ఏం చేయలేని పరిస్థితి ఉండేది. అయితే కొత్త చట్టంలో మూడంచెల అప్పిలేట్ అథారిటీలను నియమించనున్నారు. తహసీల్దారు, ఆర్డీవోల మ్యుటేషన్లపై అభ్యంతరాలను స్వీకరించే అవకాశం ఉంది.ఆర్వోఆర్ రికార్డుల్లో తప్పులుంటే వాటిపై మొదటి అప్పీలుపై రివిజన్ అధికారాలు కలెక్టర్ లేదా అదనపు కలెక్టర్‌కు ఇవ్వనున్నారు, ఇక రెండో అప్పీలుపై సీసీఎల్ఏకు, మూడో అప్పీలుపై ప్రభుత్వానికి చేసుకునే వీలు ఉంటుంది. కొత్త చట్టం ద్వారా పహాణీలను కూడా అప్డేట్ చేస్తారు.

మోహన్‌బాబు మీడియాకి

క్షమాపణలు చెప్పాలి

బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): మంచు ఫ్యామిలీ వివాదం గంటకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ వివాదంలోకి రాజకీయ నాయకులు ఎంట్రీ ఇచ్చారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలని సూచించారు. రాజాసింగ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.'మోహన్ బాబు మీడియాకి క్షమాపణలు చెప్పాలి. మోహన్ బాబు కొడుకు మీడియాను పిలిచాడు. అందుకే మీడియా ఇంటి లోపలికి వెళ్లింది. మీ ఇంటి ఇష్యూ మీ ఇంట్లో పెట్టుకుంటే బాగుంటది.. కానీ పబ్లిక్‌లో పెట్టేశారు. మోహన్ బాబుకి నా సజెషన్.. ఈ ఇష్యూని ఇలానే వదిలేస్తే చాలా పెద్దది అవుతుంది. మీరు మీడియాకి క్షమాపణలు చెప్పాలి.. గాయాలైన రిపోర్టర్‌ను వెళ్లి కలవండి' అని బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ సూచించా రు. మోహన్ బాబు దాడిలో గాయపడ్డ జర్నలిస్ట్ రంజిత్‌కు యశోద ఆస్పత్రిలో సర్జరీ జరిగింది. జైగోమాటిక్ బోన్‌ను వైద్యుల బృందం సరిచేసింది. కంటికి, చెవికి మధ్య మూడు లెవెల్స్‌లో ఫ్రాక్చర్లు అయ్యాయి. జైగోమాటిక్ ఎముక మూడు చోట్ల విరిగింది. ఫ్రాక్చర్లు అయిన చోట సర్జరీ చేసి.. స్టీల్ ప్లేట్ అమర్చారు యశోద ఆస్పత్రి వైద్యులు. రంజిత్‌ను అబ్జర్వేషన్‌లో ఉంచాలని వైద్యులు చెబుతున్నారు. అటు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన మోహన్ బాబు.. డిశ్చార్జ్ అయ్యారు. రెండు రోజుల పాటు ఆస్పత్రిలో ఉన్న మోహన్‌బాబుకు.. వైద్యులు చికిత్స అందించారు.

జర్నలిస్టును నేను కొట్టడం తప్పే

మీడియాపై దాడి చేయాలని అనుకోలేదు

ఆరోజు చీకట్లో ఈ ఘటన జరిగింది

జర్నలిస్టికి తగిలిన దెబ్బకు బాధపడుతున్నా

ఆ మీడియా ప్రతినిధి నా తమ్ముడు లాంటివాడు

అతని ఫ్యామిలీ గురించి నేను ఆలోచిస్తున్నా

నా ఫ్యామిలీ గురించి ఆలోచించేది ఎవరు?

నేను కేవలం సినిమాల్లో మాత్రమే నటిస్తా

జీవితంలో నటించను.. ఆ అవసరం లేదు

మరో ఆడియో వదిలిన మోహన్ బాబు

హైదరాబాద్, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): జల్‌పల్లిలోని తన నివాసంలోకి మంచు మనోజ్ వెంట చొరబడిన జర్నలిస్ట్‌పై దాడి చేయడం తప్పేనని సీనియర్ నటుడు మోహన్ బాబు అంగీకరించారు. మంచు ఫ్యామిలీలో గత ఐదు రోజుల నుంచి వివాదం కొనసాగుతుండగా.. మంగళవారం రాత్రి గేట్లు తోసుకుంటూ తన అనుచరులు, మీడియా సభ్యులతో కలిసి మంచు మనోజ్ ఇంట్లోకి ప్రవేశించాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన మోహన్ బాబు ముందు మైక్ పెట్టిన ఒక జర్నలిస్ట్.. 'ఈ ఇష్యూపై మీరు ఏం చెప్తారు?' అని ప్రశ్నించారు. దాంతో సహనం కోల్పోయిన మోహన్ బాబు.. ఆ మైక్‌ను తీసుకుని జర్నలిస్ట్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో జర్నలిస్ట్ తలకి గాయమై ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జర్నలిస్ట్‌పై దాడి తర్వాత మోహన్ బాబు కూడా అస్వస్థతకి గురై.. ఆసుపత్రిలో చేరి చికిత్స అనంతరం గురువారం డిశ్చార్జ్ అయ్యారు. ఈ క్రమంలో ఇంటికి వెళ్లిన మోహన్ బాబు.. ఒక ఆడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇందులో ఫ్యామిలీ వివాదంపై క్లారిటీ ఇవ్వడంతో పాటు జర్నలిస్ట్‌పై దాడి, దానికి గల కారణాన్ని కూడా మంచు మోహన్ బాబు వెల్లడించారు. దాడి ఘటనపై చింతిస్తున్నట్లు కూడా ఆయన చెప్పుకొచ్చారు. "మీడియాపై దాడి చేయాలని నేను అనుకోలేదు. ఆరోజు చీకట్లో ఈ ఘటన జరిగింది. మీడియా ముసుగులో నాపై దాడి చేసే అవకాశం ఉందని ఆలోచించా.. జర్నలిస్ట్‌కి తగిలిన దెబ్బకు నేను చాలా బాధపడుతున్నాను. ఆ మీడియా ప్రతినిధి నా తమ్ముడు లాంటివాడు.. అతని ఫ్యామిలీ గురించి నేను ఆలోచిస్తున్నాను. కానీ.. నా ఫ్యామిలీ గురించి ఆలోచించేది ఎవరు? నేను కేవలం సినిమాల్లో మాత్రమే నటిస్తాను. నిజ జీవితంలో నటించను.. ఆ అవసరం కూడా నాకు లేదు" అని మంచు మోహన్ బాబు వెల్లడించారు. 'నా ఇంట్లోకి చొరబడి నా ప్రశాంతతని దెబ్బతీశారు. ఒకవేళ నేను నా ఇంటి గేటు బయట అలా దాడి చేసి ఉంటే నాపై కేసులు పెట్టి అరెస్ట్ చేసుకోవచ్చు. అంతెందుకు నేనే పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగిపోతా. మా కుటుంబంలోని సమస్యని పరిష్కరించుకోవడానికి ఎవరూ మధ్యవర్తులు అవసరం లేదు. మేము కూర్చొని మాట్లాడుకుని .. సమస్యని పరిష్కరించుకుంటాం" అని మంచు మోహన్ బాబు ధీమా వ్యక్తం చేశారు. "మీడియాలో కేవలం నేను కొట్టిన విషయాన్నే ప్రస్తావిస్తున్నారు. నిజమే.. నేను అలా కొట్టడం తప్పే. కానీ.. ఏ సందర్భంలో కొట్టానో ఆలోచించాలి కదా? నేను ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను. అవన్నీ వదిలేసి.. కేవలం కొట్టిన విషయాన్నే పదే పదే ప్రస్తావిస్తున్నారు" అని మంచు మోహన్ బాబు మండిపడ్డారు. జల్‌పల్లిలో ప్రైవేట్ బౌన్సర్లతో మంచు మనోజ్, మంచు విష్ణు అక్కడ భయానక వాతావరణ సృష్టించారు. దాంతో ఇప్పటికే ఈ ఇద్దరిపై సొంత పూచీకత్తుతో బైండోవర్ చేసిన పోలీసులు.. మోహన్ బాబుని కూడా విచారణకి పిలిచారు. కానీ.. తెలంగాణ హైకోర్టు నుంచి డిసెంబరు 25 వరకూ పోలీసుల విచారణ నుంచి మోహన్ బాబు మినహాయింపు తెచ్చుకున్నారు.

కోర్టుకు హాజరు కాలేకపోతున్నా

మరో తేదీ ఇవ్వండి

నాగార్జున 'పరువు నష్టం కేసు'లో

కోర్టుకు తెలిపిన కొండా సురేఖ

హైదరాబాద్, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం కేసులో తాను కోర్టుకు హాజరుకాలేక పోతున్నానని, మరో తేదీ ఇవ్వాలని మంత్రి కొండా సురేఖ కోర్టును కోరారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను వాయిదా వేసింది. తనపై చేసిన వ్యాఖ్యలకు గాను నాగార్జున మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసులో మంత్రికి ఇదివరకే కోర్టు సమన్లు జారీ చేసింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది.అయితే మంత్రిగా వివిధ కార్యక్రమాల కారణంగా సురేఖ విచారణకు హాజరు కాలేకపోతున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరో తేదీ ఇస్తే హాజరవుతారని కోర్టుకు తెలిపారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు

నిరసన సెగ

హైదరాబాద్, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు మరోసారి నిరసన సెగ తగిలింది. తాండూర్ లోని గిరిజన బాలికల వసతి గృహంలో బాలికలకు వైద్య చికిత్స పరిశీలనకు జిల్లా కలెక్టర్ వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతరేకంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. అనారోగ్యానికి గురైన బాలికలకు ఆసుపత్రిలో చికిత్స అందించాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. మూడు రోజుల క్రితం వసతిగృహంలో 16 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు.

వృద్ధ దంపతుల హత్య మిస్టరీని

చేధించిన పోలీసులు

ఖమ్మం,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో జరిగిన వృద్ధ జంట హత్య మిస్టరీని పోలీసులు చేధించారు. ఓ నిందితుడి ఫోన్‌కాల్ ఆధారంగా పక్షం రోజుల వ్యవధిలోనే పోలీసులు ఈకేసులో పురోగతి సాధించారు. వృద్ధ దంపతులను బంగారం, డబ్బు కోసమే హత్య చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు. జగ్గయ్యపేటకు చెందిన నేర ప్రవృత్తి కలిగిన ఓ నిందితుడితో పాటు మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కొత్త కొత్తూరులో 15 రోజుల కిందట వృద్ధ దంపతులు యర్ర వెంకటరమణ, కృష్ణకుమారి తమ సొంతింట్లో దారుణహత్యకు గురయ్యారు. హత్యకు సంబంధించి ఆనవాళ్లు లభించకుండా నిందితులు పక్కా పథకం ప్రకారం వ్యవహరించటంతో పోలీసులకు ఈ కేసు సవాల్‌గా మారింది. మూడు నెలల క్రితం వృద్ధ దంపతులు అనారోగ్యం బారిన పడి ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆ సమయంలో వారిని దొంగల ముఠా సభ్యులు పరిచయం చేసుకున్నారు. ఫోన్ నంబర్ తీసుకున్నారు. ఈ కేసును ఛేదించేందుకు సీపీ సునీల్‌దత్ ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. కాల్ డేటా, సీసీ కెమెరాల పరిశీలనకు ప్రత్యేక బృందాలను నియమించారు. నిందితుడు తన ఫోన్‌తో పాటు మిగిలిన ముగ్గురి ఫోన్లను ఒక్కొక్కటి ఒక్కోచోట పడేయటంతో కాల్ డేటా, జీపీఆర్ఎస్‌తో మరికొన్ని ఆధారాలు సేకరించారు. 3 ఫోన్ల లో ఓ ఫోన్ నంబర్ జగ్గయ్యపేట వాసి పేరిట నమోదవటంతో పూర్తి వివరాలు రాబట్టారు. పోలీసు శాఖలో అతడిపై కేసుల వివరాలు సేకరించారు. సదరు వ్యక్తిపై 2012లో హత్య కేసు నమోదైందని తెలుసుకోవటంతో తమదైన శైలిలో దర్యాప్తు సాగించారు.

ప్రకటనలు కాదు కావల్సింది.. పథకాలు

ఎక్స్‌వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా

హైదరాబాద్, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలతో కాలం గడుపుతుందని, కావల్సింది ప్రకటనలు కాదని పథకాలని అవి గుర్తుపెట్టుకుంటే మంచిదని కేటీఆర్ ఎక్స్‌వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. కోతలు, కూతలు కాదు చేతలు కావాలంటూ చురకలం టించారు. అధికారంలోకి వస్తే ఎకరాకు ఏడాదికి 15 వేలు అని ఊదరగొ టారన్నారు. కానీ ఏడాదిగా ప్రకటనలతోనే కాలం వెళ్లదీస్తు న్నారని మండిపడ్డారు. అర్హుల కోసం, అమలు కోసం మంత్రివర్గ ఉపసంఘం అని సభలు, సమావేశాలు పెట్టారని, ఏడాదిగా రైతుబంధు మీద కొండను తవ్వి ఎలుకను పట్టలేదు.. మంత్రివర్గ ఉప సంఘం నివేదిక ఊసేలేదు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం అబద్ధాలు చెప్పారని, అధికారం దక్కిన తర్వాత పథకాల ఎగవేతకు కుంటిసాకులు వెతుకుతున్నారని విమర్శించా రు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసంతో మీసం మెలేసి న రైతన్నలను.. ఏడాది కాంగ్రెస్ పాలనలోనే అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా కల్లు తెరవాలని సూచించారు. వర్షం కురుస్తుందో లేదో, సాగునీరు, కరెంట్, పెట్టిన పెట్టుబడికి తగిన దిగుబడి వస్తుందో.. లేదో? అని తెలియకున్నా భూమిని నమ్మి సేద్యం చేసి ప్రపంచానికి బువ్వను అందించే రైతన్నలకు భరోసా ఇవ్వాలన్నారు. అమ్మల విషయంలో, అన్నదాతల విషయంలో వివక్ష చూపొద్దన్నారు. పథకాల అమలు ఎగవేతకు కారణాలు వెతకొద్దన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటన

పలువురు కేంద్రమంత్రులతో భేటీ.. కిషన్‌రెడ్డితో సీఎం భేటీ

రాహుల్‌గాంధీతో భేటీ అయ్యే అవకాశం

న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): సీఎం రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్? రెడ్డితో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?ను కూడా రేవంత్ రెడ్డి కలిశారు. దిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్? పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీతో పాటు సీనియర్? నేతలను కూడా ఆయన కలిసే అవకాశం ఉంది. పీసీసీ కార్యవర్గం ఎంపిక, మంత్రివర్గ విస్తరణ అంశాలపై అధిష్ఠానంతో చర్చించే ఛాన్స్ ఉంది. రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్? ఎంపీలతో ఇవాళ రాత్రి రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పార్లమెంట్?లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.

విద్యాలయాల వసతుల కల్పనలో కాంగ్రెస్ విఫలం

చలికివణుకుతున్న విద్యార్థులు : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): రాష్ట్రంలో గురుకులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదని, దీంతో విద్యార్థులు చలికి వణుకుతున్నారని బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాలయాల్లో వసతులు కల్పించడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కష్టాల కడలిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలు కొట్టుమిట్టాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు దుప్పట్లు లేక చలికి వణికిపోతూ నేలపైనే నిద్రిస్తున్నారని, చన్నీటితో స్నానం చేస్తున్నారన్నారు. ఇది ప్రభుత్వ చేతగానితనానికి, అసమర్థతకు నిదర్శనమని మండిపడ్డారు. కేవలం జగిత్యాల జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఇదే రకమైన పరిస్థితులు ఉన్నాయని చెప్పడంలో సందేహం లేదన్నారు. ఆడబిడ్డలు చదువుతున్న పాఠశాల్లో అన్ని వసతులు కల్పించాలని, తగిన విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం సారంగాపూర్ కస్తూర్బా విద్యాలయంలో తొమ్మిది మంది విద్యార్థినులు అస్వస్థత చెందగా, అందులో ముగ్గురిని స్థానిక దవాఖానకు, మరో ఆరుగురిని జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స అనంతరం కోలుకోవడంతో సాయంత్రం ఇండ్లకు పంపించిన విషయం తెలిసిందే. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగింది. దీంతో 15 మంది విద్యార్థినులు దవాఖానలో చేరారు.

మంత్రివర్గ విస్తరణపై హైమాండ్‌దే

నిర్ణయం: మల్లు భట్టి విక్రమార్క

ఢిల్లీ,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క గురువారం ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు.

సచివాలయంలో ఫేషియల్ రికగ్నేషన్

హైదరాబాద్,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): తెలంగాణ సచివాలయంలో గురువారం నుంచి ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్ అమలులోకి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటలు దాటినా కొందరు ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉద్యోగుల సమయపాలనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఫేస్ రికగ్నిషన్‌కు సంబంధించి సీఎస్ శాంతి కుమారి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ఫేషియల్ రికగ్నేషన్ విధానంపైనే రోజువారి అటెండెన్స్ నమోదు చేయనున్నారు. గురువారం నుంచి అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఇది వర్తిస్తోంది. సచివాలయం ఉద్యోగుల అటెండెన్స్ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం నుంచి ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్‌ను తప్పనిసరి చేసింది. అందులో భాగంగా ఇప్పటికే సచివాలయంలోని అన్ని విభాగాల్లో ఫేస్ రికగ్నిషన్ డిజిటల్ మిషన్లను ఏర్పాటు చేసింది. ఉద్యోగులకుసంబంధించిన ఐడీ నెంబర్లతో సహా ఫేస్‌లను మిషన్‌లో అధికారులు నమోదు చేశారు. గురువారం ఉదయం నుంచే ఉద్యోగులు తమ విధులకు హాజరయ్యే ముందు ఫేస్ రికగ్నిషన్ మిషన్‌లో తమ అటెండెన్స్ నమోదు చేసుకుని విధులకు హాజరవుతున్నారు. ఇక నుంచి ఉద్యోగుల అటెండెన్స్, వారి జీతభత్యాల చెల్లింపులు ఈ అటెండెన్స్ ద్వారానే జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి!

సుప్రీంకోర్టులో అఫిడవిట్ సమర్పించిన ప్రభుత్వం

అమరావతి చుట్టూ వివాదాల పరిష్కారానికి చర్యలు

అమరావతి,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): అమరావతి నిర్మాణం చుట్టూ వైసీపీ ప్రభుత్వం సృష్టించిన న్యాయపరమైన వివాదాలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అమరావతి మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా పరిగణించడంతో పాటు రాష్ట్ర రాజధాని అమరావతిని కొనసాగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సుప్రీం కోర్టుకు వివరించింది. మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా ఏపీ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ జగన్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైంది. దీంతో వివాదాన్ని ముగించాలని ఎన్డీఏ భావిస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా రాజధానిని ఖరారు చేసేలా అడుగులు వేస్తున్నారు. సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న వివాదాన్ని పరిష్కరించిన తర్వాత రాజధానిని సాధికారికంగా ప్రకటించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాజధాని మాస్టర్ ప్లాన్ అమలు చేయడంతో పాటు భూసమీకరణలో నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు చట్టపరంగా నెరవేర్చాల్సిన హామీ ప్రకారం అమరావతిని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో గత ప్రభుత్వ దాఖలు చేసిన పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.రాజధాని నిర్మాణంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధి. భూములుచ్చిన రైతులకు భాగంగా అభివృద్ధి చేసిన ప్లాట్లను అన్ని రకాల మౌలిక వసతులతో మూడేళ్లలో పూర్తి చేస్తామని సుప్రీం కోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీ రాజధాని విషయంలో వైసీపీ ప్రభుత్వ నిర్ణయంపై ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుతోపాటు, సుప్రీంకోర్టు జారీ చేసే ఆదేశాలకు కట్టుబడి ఉంటామని పేర్కొంది. రాజధాని విషయంలో నెలకొన్న సందిగ్ధతకు ముగింపు పలికేలా, ఇప్పటికే జరిగిన జాప్యం, నష్టాన్ని, రైతులు, రాష్ట్ర ప్రజల న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కోర్టు ముందున్న స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణ ముగించాలని కోరింది. అమరావతి రాజధాని అంశానికి సంబంధించిన కేసుల విచారణ గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం 16 పేజీల అఫిడవిట్ దాఖలు చేసింది. సచివాలయం కోసం శాశ్వత భవనాలు సిద్ధమైన తరువాత ప్రస్తుతం ఉన్న భవనాలను ఇతర అవసరాల కోసం వినియోగిస్తామని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. హైకోర్టు న్యాయ మూర్తులు, మంత్రులు, అఖిలభారత సర్వీస్ అధికారులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీల నివాసాల కోసం 2018-19లోనే భవన నిర్మాణాలు ప్రారంభమయ్యాయని సీఎస్ వివరించారు. పీ ప్రభుత్వం 2014లో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ చట్టాన్ని చేసి ఏపీసీఆర్డీఏని ఏర్పాటు చేసింది. గవర్నర్ ఆమోదముద్రతో ఆ చట్టాన్ని 2014 డిసెంబర్ 30న గెజిట్లో ప్రచురించారు. విజయవాడ, గుంటూరు నగరాల మధ్య కృష్ణా నదివెంబడి ఉన్న 24 రెవెన్యూ గ్రామాల్లో 53,748 ఎకరాల విస్తీర్ణాన్ని రాజధాని నగర ప్రాంతంగా గుర్తించి 2014 డిసెంబర్ 30న జీఓ ఎంఎస్ నం.254ను విడుదల చేశారు. సీఆర్డీఏ చట్టంలోని సెక్షన్ 3(3)ప్రకారం మొత్తం 122 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని రాజధాని ప్రాంతంగా గుర్తించారు. ఆ తర్వాత 2015 జూన్ 9న విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెం. 141లో రాజధాని ప్రాంతాన్ని 122 చ.కి.మీ.కి బదులుగా 217 చ.కి.మీలుగా సవరించారు. అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ చట్టంలోని సెక్షన్ 39 ప్రకారం 2016 ఫిబ్రవరి 23న ప్రచురించింది. మాస్టర్ ప్లాన్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కొన్ని హామీలు ఇచ్చింది. అమరావతిని కేవలం ప్రభుత్వ పరిపాలనా నగరంగానే కాకుండా ఆర్థిక కూడలిగా తీర్చిదిద్దుతామని రైతులకు హామీ ఇచ్చింది. అమరావతిలో కనీసం లక్ష నుంచి 1.5 లక్షల మంది నివసించేలా ఒక్కోటి వెయ్యి ఎకరాల్లో 27 టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామని ప్రణాళికలో పేర్కొన్నారు. ప్రతి టౌన్ షిప్ 250 ఎకరాల చొప్పున నాలుగు భాగాలుగా విభజించి అక్కడ నివాస ప్రాంతాలకు నడిచి వెళ్లేంత దూరంలో ప్రాథమిక పాఠశాల, షాపింగ్ ఉండేలా చూస్తామని వివరించారు. కృష్ణానదికి అభిముఖంగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసి, అక్కడ అన్ని ముఖ్యమైన కార్పొరేట్, ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది. 2016 ఫిబ్రవరి 23న ప్రకటించిన మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని అభివృద్ధి చేస్తుందని నవ నగరాల ఇతివృత్తంతో దశల వారీగా 2050 వరకు ఈ ప్రక్రియ సాగుతుందని సీఎస్ అఫిడవిట్‌లో వివరించారు. భవిష్యత్తులో ఎదురయ్యే అవసరాలు, అవకాశాలపై ఆధారపడి ఈ ప్రక్రియ కొనసాగుతుందని సుప్రీంకోర్టు ఇచ్చే తదుపరి ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కోర్టు ముందున్న ఎస్ఎల్పిపై విచారణ ముగించాలని కోరింది. ఈ పిటిషన్‌పై నేడు చీఫ్ జస్టిస్ విచారణ జరపునున్నారు.

అంతర్జాతీయ స్థాయిలో కరిక్యులమ్

కలెక్టివ్ టీమ్ బిల్డింగ్‌తో విద్యారంగ అభివృద్ధికి చర్యలు

మానవ వనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): నాలెడ్జి సొసైటీ మన ప్రభుత్వ లక్ష్యం ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. మానవ వనరుల శాఖపై సమీక్షలో బాబు మాట్లాడారు. "ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాల ద్వారా అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తేవాలి. ప్రైవేటు విద్యావ్యవస్థను తొక్కేయడం మన విధానం కాదు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయం. రాబోయే రోజుల్లో నాలెడ్జి ఎకానమీలో తెలుగు విద్యార్థులు నెం.1గా నిలవాలి. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రత్యేక బృందాలను పంపి అక్కడ బోధన, అభ్యసన పద్ధతులపై అధ్యయనం చేయాలి. తదనుగుణంగా కరిక్యులమ్ లో మార్పులు చేసి, ఎన్ఐఆర్ఎఫ్, గ్లోబల్ ర్యాంకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. సివిల్ ఏవియేషన్, గ్రీన్ ఎనర్జీ, టూరిజం రంగాల్లో భవిష్యత్ అవకాశాలను అంచనావేసి ఆయా యూనివర్సిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. స్కిల్స్, ఎంప్లాయ్ మెంట్ ను బ్యాలెన్స్ చేయాల్సి ఉంది. ఇందుకోసం అమరావతి రాజధానిలో ఏర్పాటుచేసే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో రాష్ట్రంలోని 5 జోన్లలోని స్కిల్ డెవలప్ మెంట్ సంస్థలను అనుసంధానిస్తాం. డిజిటల్ టీచింగ్, లెర్నింగ్ పై దృష్టి సారించాలి. సొసైటీ అవసరాలను బట్టి స్కిల్ అప్ గ్రేడేషన్ చేపట్టాలి. ఒకేషనల్ విద్యపై దృష్టిసారించాలి. పాఠశాలల్లో రేటింగ్ మెరుగుదలకు కలెక్టివ్ టీమ్ బిల్డింగ్ తో ర్యాంకింగ్స్ మెరుగుదలకు కృషిచేసి, విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని చంద్రబాబునాయుడు విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్

ఏపీని నెం.1గా నిలబెడతాం

స్వర్ణాంధ్ర 2047 విజన్‌తో ముందుకు

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం

సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు



అమరావతి,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): ఆరు నెలల ప్రభుత్వ పాలనపై సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెం ట్స్ చేశారు. రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో.. ఆరు నెలలు గడిచిందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు.. సుపరిపాల నతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టామని చంద్రబాబు వ్యాఖ్యా నించారు. రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్ అనే నినాదంతో.. ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నామని వివరించారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో ఏపీని నెం.1గా నిలబెడతామని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యింది. ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయి. సంక్షోభాలను అవకాశాలుగా తీసుకొని సంక్షేమంగా మలిచే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్ప టి నుంచీ.. రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తోంది. పిచ్చిపిచ్చి రంగులు ఉండవు.. మా బొమ్మలు కనిపించవు.. పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం. రాష్ట్రమే ఫస్ట్...ప్రజలే ఫైనల్ అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ.. ప్రజలు మాపై ఉంచిన నమ్మ కాన్ని నిలబెట్టుకున్నాం. అందరి సహకారంతో స్వర్ణాంధ్ర - 2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింపజేస్తాం' అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. అయితే.. కూటమి ప్రభుత్వ 6 నెలల పాలనపై వైసీపీ ఘాటైన విమర్శలు చేస్తోంది. చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. ప్రజలు మోసం చేశారని ఆరోపిస్తోంది. 'ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు చంద్రబాబు తూట్లు పొడిచారు. అన్ని వర్గాలను నమ్మించి అధికారంలోకి వచ్చాక నయవంచనకు పాల్పడ్డారు. మహిళలు, రైతులు, పిల్లలు, నిరుద్యోగులను నిలువునా ముంచారు. డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలక్షేపం చేస్తున్నారు' అని వైసీపీ ఆరోపిస్తోం ది. 'రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం హామీని నెరవేర్చలేదు. ప్రతి మహిళకి ఏడాదికి రూ.18,000 సాయం.. ఉచిత బస్సు ప్రయాణం లేదు. తల్లికి వందనం, యువతకు నిరుద్యోగ భృతిని అమలు చేయడం లేదు. చంద్రబాబు ఆరు నెలల పాలనలో అన్నీ మోసాలే కనిపిస్తు న్నాయి. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15 వేలు.. కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఇస్తాం అని చెప్పారు. 46 లక్షల మంది తల్లుల ఎదురుచూస్తున్నారు' అని వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.'ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామన్నారు. వాటి కోసం 54 లక్షల మంది రైతన్నల ఎదురుచూస్తున్నారు. ప్రతి ఇంటికి ఉ చితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. ఇప్పటికే రెండు సిలిండర్లు ఎగనామం పెట్టారు. నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి కోసం లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు' అని కూటమి ప్రభుత్వం పాలనపై వైసీపీ ఫైర్ అవుతోంది.

జీరో డ్రాపవుట్స్, ఎన్‌రోల్‌మెంట్‌పై

దృష్టి సారించాలి

కలెక్టర్లకు మంత్రి నారా లోకేశ్ ఆదేశం

అమరావతిలో జిల్లా కలెక్టర్లతో సమావేశం అమరావతి, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): గత ఐదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదని, రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఏపీ మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుంబిగించాలని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలని, జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు. పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ను పొందుపరుస్తూ జిల్లాలవారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నాం. రాబోయే పంద రోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు దృష్టి సారించాలి. ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనంపై దృష్టి సారించాలి. పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందజేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం లోకల్ మెనూతో మధ్యాహ్న భోజనం అందించే వెసులుబాటును కలెక్టర్లకు కల్పించాం. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై దృష్టిపెట్టాలి. హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, కనీస మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. ఇంద కోసం ప్రతివారం విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని చేపట్టాం. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెస్, సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. పాఠశాలలు, కళాశాలల్లో మత్తుపదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాం.

తల్లిదండ్రులను కోల్పోయిన నిచిన్నారులకు పెన్షన్

కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): ఏపీ సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో ఆలోచించి కీలక నిర్ణయం తీసుకున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు పెన్షన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో రెండో రోజు కూడా సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగానే, తల్లిదండ్రులు లేని పిల్లల పరిస్థితి పట్ల కలెక్టర్లతో చర్చించారు. రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించే ప్రక్రియ 3 నెలల్లో పూర్తి చేయాలని, వారికి నెలనెలా పెన్షన్ అందించాలని స్పష్టం చేశారు. ప్రతి ఏటా ఇలాంటి పిల్లల జాబితాను అప్ డేట్ చేయాలని సూచించారు.

తిరుపతిలో భారీ వర్షం

జాగ్రత్తగా ఉండాలని ప్రయాణికులకు అధికారుల సూచన

తిరుమల, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): తిరుపతిలో గురువారం భారీ వర్షం కురిసింది. వర్షం కురవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చలి తీవ్రత కూడా పెరిగింది. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్లపై వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు హితవు చెప్పారు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో సిబ్బంది అప్రమత్తం అయ్యారు. పాప వినాశనం, శ్రీవారి పదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేశారు. గో గర్భం, పాప వినాశం పూర్తిగా నిండిపోయి బయటకు నీరు ఔట్ ఫ్లో అవుతున్నది. భారీగా కురిసిన వర్షం వల్ల తిరుపతి వీధులు జలమయం అయ్యాయి. గొల్లవానిగుంట, లక్ష్మీపురం కూడలి తదితర లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ప్రవహిస్తున్నది. వెస్ట్ చర్చి చౌరస్తాలోని రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతం వర్షపు నీటితో నిండిపోవడంతో అధికారులు వాహనాలను దారి మళ్లించారు.

ఏపీలో రికార్డు స్థాయి మద్యం విక్రయాలు

ప్రభుత్వానికి భారీగా సమకూరిన ఆదాయం

అమరావతి,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి):కొత్తగా మద్యం విధానం అమల్లోకి రావడంతో ఆంధ్రప్రదేశ్‌లో మందుబాబులు పండుగ చేసుకుంటున్నారు. కొత్త విధానం అమల్లోకి వచ్చిన రోజే వైన్స్, బార్లకు బారులు తీరారు. ఫలితంగా మూడు నెలల్లోనే రికార్డు స్థాయిలోనే భారీగా విక్రయాలు జరిగాయి. మందుబాబులకు మందు.. ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నికల్లో తీవ్రంగా ప్రభావితం చేసిన మద్యం విధానం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారిపోయింది. బ్రాండెడ్ మద్యం.. అన్ని రకాల బ్రాండ్ మద్యం అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. కొత్త మద్యం విధానం అమల్లోకి రావడంతో భారీగా అమ్మకాలు జరిగాయి. ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో అక్టోబర్ 16వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్‌లో 3,300 దుకాణాల్లో విక్రయాలు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 16 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు రూ.4,677 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయి. 19.33 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరిగాయి. మద్యం విక్రయాలు భారీగా జరగడంతో మందుబాబులు పండుగ చేసుకోగా.. ప్రభుత్వానికి భారీగా మద్యం నుంచి ఆదాయం లభించింది. కొత్త సంవత్సరం.. సంక్రాంతి పండుగకు ఊహించని రీతిలో మద్యం విక్రయాలు ఉంటాయని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది.

వైసీపీ మరో దెబ్బ

పార్టీని వీడిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్

అమరావతి, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. కీలక నేతలు పార్టీని వీడుతున్నారు. ఆ క్రమంలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్, పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త విజయసాయిరెడ్డికి పంపానన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని వైఎస్ జగన్‌కు అవంతి శ్రీనివాస్ సూచించారు. ఐదేండ్లు పాలించాలని కూటమికి రాష్ట్ర ప్రజలు తీర్పు చెబితే కనీసం ఐదు నెలలు కూడా టైం ఇవ్వకుండా ధర్నాలు అంటే ఎలా అని ప్రశ్నించారు. పార్టీ అంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గత ఐదేండ్లు పార్టీ కార్యకర్తలు నలిగిపోయారన్నారు. తాడేపల్లిలో కూర్చుని ఆయన (జగన్) ఆదేశాలిస్తే.. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు.

అదే కోవలో భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీకి కీలక నేతలు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నారు ఆ పార్టీ సీనియర్ నేతలు. ఏళ్లుగా ఆ పార్టీని అంటిపెట్టుకున్న నేతలు సైతం ఇప్పుడు ఆ పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. సిద్ధమవడం ఏంటి.. ఆల్రెడీ కొందరు ముఖ్య నేతలు పార్టీ వీడగా.. మరికొందరు పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. గురువారం ఉదయాన్నే మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అవంతీ శ్రీనివాస్ ఊహించని రీతిలో తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. ఇలా ఉండగానే మరో కీలక పరిణామం వైసీపీని భారీగా కుదిపేసింది. ఇదేకోవలో మరో నేత వైసీపీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు. జగన్ పార్టీకి రాజీనామా చేసేందుకు భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కొంతకాలంగా వైసీపీ కార్యక్రమాలకు గ్రంధి శ్రీనివాస్ దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే మరికొన్ని రాజీనామాలు ఉంటాయని వార్తలు వస్తున్నాయి. ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఆ తర్వాత ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేస్తారని వైసీపీలోనే పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీన్ని బట్టి చూస్తే రాజీనామాలు ఇప్పట్లో ఆగే పరిస్థితి అయితే కనిపించట్లేదు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. వైసీపీ నేతల్లో అంతర్మథనం మొదలైనట్లుంది. గత ఐదేళ్ల పాలన దృష్ట్యా రాష్ట్రంలో పార్టీకి భవిష్యత్ లేదనే నిర్ణయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారట. అందుకే.. పక్క చూపులు చూస్తున్నారట. ఇప్పటికే చాలా మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా.. మరికొందరు అదే ఆలోచనలో ఉన్నారు. ఇక కొందరు నేతలైతే అసలు పార్టీలో ఉన్నారో, లేదో కూడా తెలియడం లేదు. పార్టీతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కీలక నేతలు ఎన్నికల తర్వాత వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితి బట్టి చూస్తే వైసీపీ దుకాణం త్వరలోనే బంద్ అవడం ఖాయం అని పొలిటికల్ సర్కిల్‌లో టాక్ నడుస్తోంది.

విజయవాడ మీదుగా బెంగళూరుకు ప్రత్యేక రైలు

నెల పాటు ఎనిమిది స్పెషల్ రైళ్ల పొడిగింపు

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా రైల్వే శాఖ నిర్ణయం

అమరావతి,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): అదనపు రద్దీని క్లియర్ చేయడానికి ఎస్ఎంవీబీ- హౌరా మధ్య విజయవాడ మీదుగా స్పెషల్ రైలు అందుబాటులోకి తెచ్చారు. ఎస్ఎంవీబీ బెంగళూరు నుంచి బయలుదేరే స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌ను (08565) రైలు అందుబాటులోకి తెచ్చారు. ఈ రైలు డిసెంబర్ 14 (శనివారం)న ఉదయం 10.15 గంటలకు ఎస్ఎంవీబీ బెంగళూరులో బయలుదేరుతోంది. ఈ రైలు మరుసటి రోజు ఆదివారం రాత్రి 9.45 గంటలకు హౌరా చేరుకుంటుంది. ఈ రైలు ఆంధ్రప్రదేశ్‌లోని రేణిగుంట, గూడూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం, పలాస తదితర స్టేషన్లలో ఆగుతోంది. ఈ రైలుకు థర్డ్ ఏసీ-2, స్లీపర్ క్లాస్-9, సెకండ్ క్లాస్ లగేజ్ కమ్ గార్డ్/ దివ్యాంగజన్ కోచ్ - 2 ఉంటాయి. ప్రయాణీకుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి ప్రత్యేక రైళ్లను పొడిగించాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. కొచ్చువేలి (త్రివేండ్రం నార్త్) - షాలిమార్ ప్రత్యేక (06081) రైలు డిసెంబర్ 20 నుంచి జనవరి 24 వరకు అందుబాటులో ఉంటుంది. షాలిమార్ - కొచ్చువేలి (త్రివేండ్రం నార్త్) ప్రత్యేక (06082) రైలు డిసెంబర్ 23 నుండి జనవరి 27 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రెండు రైళ్లు ఆంధ్రప్రదేశ్‌లోని రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, విజయనగరం తదితర స్టేషన్లలో ఆగుతాయి. తిరునెల్వేలి%-% షాలిమార్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ (06087) రైలు డిసెంబర్ 19 నుంచి జనవరి 23 వరకు అందుబాటులో ఉంటుంది. షాలిమార్ - తిరునెల్వేలి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (06088) రైలు డిసెంబర్ 21 నుండి జనవరి 25 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైళ్లు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలాస తదితర స్టేషన్లలో ఆగుతాయి. పోదనూరు - బరౌని ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (06055) రైలు డిసెంబర్ 21 నుండి జనవరి 25 వరకు అందుబాటులో ఉంటుంది. బరౌని - పోదనూరు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (06056) రైలు డిసెంబర్ 24 నుండి జనవరి 28 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైళ్లు ఆంధ్రప్రదేశ్‌లోని గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి, దువ్వాడ, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం తదితర స్టేషన్లలో ఆగుతాయి. తాంబరం - సంత్రాగచ్చి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ (06095) రైలు డిసెంబర్ 19 నుండి జనవరి 23 వరకు ఈ రైలు అందుబాటులో ఉంటుంది. సంత్రాగచ్చి - తాబ్‌బ్రం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (06096) రైలు డిసెంబర్ 20 నుంచి జనవరి 24 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైళ్లకు ఆంధ్రప్రదేశ్‌లోని గూడూరు, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం, పలాస తదితర స్టేషన్లలో హాల్టింగ్ ఉంది.

రాయలసీమపై అల్పపీడన ప్రభావం

చిత్తూరు జిల్లాలో భారీ వర్షాలు

స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించిన కలెక్టర్

అమరావ

మోదీ నాయకత్వంలో పురోగతి

అత్యంత వేగంగా భారత్ అభివృద్ధి

డిజిటల్ ఆవిష్కరణలతో అత్యంత పురోగతి

ప్రధానిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు

న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో.. భారతదేశం సాంకేతికత, మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆవిష్కరణలతో సహా అనేక రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించింది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా.. భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది.. దీనంతటికీ.. మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు కారణమని.. అందుకే భారత్ ప్రపంచంలోని శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ పలువురు విదేశీ నేతలు ప్రశంసలు కురిపిస్తున్నారు.. ఇదే విషయాన్ని స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ .. పలు వేదికలపై మాట్లాడటం ఆసక్తి రేపుతోంది.. ఇటీవల రష్యాలో జరిగిన కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం.. దార్శనికతను ప్రశంసించారు.. ఆయన మార్గదర్శకత్వంలో భారతదేశం తీసుకున్న ముఖ్యమైన అభివృద్ధి చర్యలను హైలైట్ చేయడంతోపాటు.. అదంతా మోదీ క్రెడిట్ అంటూ పేర్కొన్నారు.. తాను పిఎం మోదీ తరచూ మాట్లాడుతానని పేర్కొన్న పుతిన్.. 'మేక్ ఇన్ ఇండియా', ఆత్మ నిర్భర్ భారత్ వంటి ప్రధాని కార్యక్రమాల పట్ల ప్రశంసలు కురిపించారు.. దేశ అభివృద్ధికి అతని ముందున్న ఆలోచనా విధానాన్ని అభినందించారు. భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి చెందిన భవిష్యత్తు వైపు నడిపించడంలో ప్రధాని మోదీ అంకితభావాన్ని నొక్కిచెప్పిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు.. యాదృచ్ఛికంగా, తను ప్రధానమంత్రి మోడీతో తరచుగా సంప్రదింపులు జరుపుతానని.. మేము అనేక విషయాలపై మాట్లాడుకుంటామని తెలిపారు.. వాస్తవానికి, మేక్ ఇన్ ఇండియా.. ఆయన చొరవ గొప్పది అంటూ పేర్కొన్నారు. మోదీ భవిష్యత్తును చూసే వ్యక్తి.. మేము అతనితో ఈ అవకాశాల గురించి ఎల్లప్పుడూ మాట్లాడుతాము.. అలా ఉంటేనే సమగ్ర అభివృద్ధి సాధ్యం అంటూ పేర్కొన్నారు. ప్రపంచంలో భారతదేశం అద్భుతమైన వృద్ధిని గుర్తిస్తూ.. ప్రధాని మోదీ ఆర్థిక విధానాలను కూడా రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. "భారత్‌ను ఈ అభివృద్ధి వైపు, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించే దిశగా ప్రధాని ఎల్లవేళలా కృషి చేస్తున్నారు.. ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి" అంటూ పేర్కొన్నారు.

"అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం అత్యధిక వృద్ధి రేటును ప్రదర్శిస్తోంది.. ఇది మిమ్మల్ని అభినందించాల్సిన విషయం" అని పుతిన్ నొక్కిచెప్పారు.. ఆర్థిక విస్తరణ, సాంకేతిక ఆవిష్కరణలను నడపడంలో భారతదేశం సాధించిన విజయాన్ని ఎత్తిచూపారు. భారతదేశం డైనమిక్ గ్రోత్ మరియు హైటెక్ పరిశ్రమలపై వ్యూహాత్మకంగా దృష్టి సారించడం కోసం ఎక్కువగా గుర్తింపు పొందుతున్న తరుణంలో రష్యా అధ్యక్షుడి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అదనంగా, పుతిన్ నుంచి ఈ ప్రశంసలు రష్యా %-% భారతదేశం మధ్య పెరుగుతున్న ద్వైపాక్షిక బలాన్ని కూడా నొక్కి చెబుతున్నాయి. ముఖ్యంగా, 2014లో ప్రధాని మోదీ ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా' ప్రచారం.. భారత్‌ను గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, ఈ చొరవ భారతదేశాన్ని స్వయం-ఆధారిత దేశంగా (ఆత్మనిర్భర్ భారత్) మార్చడంపై దృష్టి సారించింది.. చివరికి దేశం ఎగుమతులను ప్రపంచవ్యాప్తంగా పెంచడంతోపాటు గణనీయమైన వృద్ధిని సాధించింది..

హైవేపై ఎమర్జెన్సీ ల్యాండింగ్

టెక్సస్‌లో కుప్పకూలి రెండు ముక్కలైన విమానం

టెక్సాస్,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): అమెరికాలో దక్షిణ టెక్సాస్ హైవేపై బుధవారం ఓ చిన్న ట్విన్ ఇంజిన్ ప్రొపెల్లర్ విమానం మూడు కార్లను ఢీకొట్టింది. ఆ విమానం హైవేపై ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు ప్రయత్నించిన సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. ఒక చిన్న విమానం దక్షిణ టెక్సాస్ హైవేపై క్రాష్ ల్యాండింగ్ కు ప్రయత్నించింది. అంతకు ముందు తక్కువ ఎత్తులో ఎగురుతూ, రోడ్డుపై వెళ్తున్న పలు వాహనాలను ఢీ కొట్టింది. అనంతరం హైవే పై ఉన్న ఒక బ్రిడ్జిని ఢీ కొట్టి నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో ఆ చిన్న విమానం రెండు ముక్కలైంది. విమాన శకలాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడడంతో ఆ హైవే పై భారీగా వాహనాలు నిలిచిపోయి, ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.టెక్సాస్ లోని విక్టోరియా లోని స్టేట్ హైవే లూప్ 463పై మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురికి గాయాలు కాగా, ముగ్గురికి ప్రాణాపాయం తప్పింది. నాలుగో వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక కేంద్రానికి తరలించారు. హైవేపై ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు ముందు విమానం తక్కువగా ఎగురుతూ పలు వాహనాలను ఢీకొట్టింది. విమానం ప్రమాదానికి ముందు రోడ్డుపైకి దిగుతున్న దృశ్యాలను సోషల్ మీడియా ఫుటేజీలో చిత్రీకరించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, పలువురికి గాయాలయ్యాయని విక్టోరియా పోలీస్ డిపార్ట్ మెంట్ డిప్యూటీ పోలీస్ చీఫ్ ఎలిన్ మోయా తెలిపారు. ఎమర్జెన్సీ రెస్పాండెంట్స్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు సహాయం చేసి శిథిలాలను తొలగించారు. ఈ ప్రమాదంతో హైవేపై ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ ప్రాంతానికి దూరంగా ఉండాలని డ్రైవర్లకు సూచించారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు దారితీసిన సంఘటనలను క్రోడీకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. నేషనల్ ట్రాన్స్పోర్టేషన్ సేఫ్టీ బోర్డుకి సమాచారం అందించి మరింత లోతుగా దర్యాప్తు చేయాలని భావిస్తున్నారు. ఆ విమానం క్రాష్ ల్యాండ్ కావడాన్ని కొందరు వాహనదారులు తమ స్మార్ట్ ఫోన్స్ లో చిత్రించి, సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విమానం అకస్మాత్తుగా దిగడం, తరువాత కూలిపోవడం ఆశ్చర్యానికి గురిచేసిందని సాక్షులు వర్ణించారు. "అది అలా పడిపోవడం చూస్తే భయం వేసింది" అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక వ్యక్తి చెప్పారు. ప్రమాదం జరిగిన తర్వాత తాను విమానం వద్దకు వచ్చానని, పైలట్ స్పృహలో ఉన్నాడని, కానీ అతడిని బయటకు తీయలేకపోయానని వివరించారు.

ఛతీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

12మంది మావోయిస్టులు మృతి

బస్తర్, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్‌ల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టు లు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బల గాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని కూంబింగ్‌లో నారాయణ పూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు.

జ్యోతిరాధిత్య సింధియాపై

అనుచిత వ్యాఖ్యలు

క్షమాపణలు చెప్పిన కళ్యాణ్‌బెనర్జీ

న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ. డిజాస్టర్ మేనేజ్మెంట్ బిల్లుపై బుధవారం చర్చ జరిగిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. ఓ బిల్లుపై చర్చ సమయంలో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. ఆ సమయంలో కళ్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ.. జ్యోతిరాధిత్య అందాన్ని వర్ణించారు. ఆ ఆవేశంలోనే ఆయన లేడీ కిల్లర్ అంటూ విమర్శించారు. ఈ వ్యాఖ్యలను కేంద్ర మంత్రి తప్పుపట్టారు. ఎంపీ కళ్యాణ్ బెనర్జీ క్షమాపణలు చెప్పాలని సింధియా డిమాండ్ చేశారు. అయితే టీఎంసీ ఎంపీ కళ్యాన్ బెనర్జీ.. లిఖితపూర్వకంగా క్షమాపణలు చెప్పినట్లు గురువారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వెల్లడించారు. బుధవారం జరిగిన ఘటన దురదృష్టకరమని, ఎవరు కూడా వ్యక్తిగత ఆరోపనలు చేయరాదు అన్నారు. మహిళల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు అని, అది వారి హుందాతనాన్ని భంగపరుస్తుందని తెలిపారు.

శ్రీరంగం ఆలయానికి వజ్రాల కీరిటం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): తమిళనాడులోని తిరుచ్చిలో గల ప్రఖ్యాత శ్రీరంగం రంగనాథ్ ఆలయానికి 600 వజ్రాలతో ప్రత్యేకంగా తయారు చేసిన కిరీటాన్ని విరాళంగా ఇచ్చారు. ముస్లిం అయిన జహీర్ హుస్సేన్.. భరతనాట్య కళాకారుడు. తన ప్రదర్శనల ద్వారా వచ్చిన మొత్తాన్ని కొద్దికొద్దిగా సేవ్ చేసి ఈ కిరీటాన్ని తయారు చేయించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సుందర్ భట్టర్‌కు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జహీర్ హుస్సేన్ మాట్లాడుతూ.. తనకు ముస్లిం, హిందూ, క్రిస్టియన్ అనే తేడా లేదని తెలిపారు. ఈ కిరీటాన్ని గోపాల్ దాస్ అనే కళాకారుడు రూపొందించినట్లు చెప్పారు. దీన్ని రూపొందించేందుకు దాదాపు ఎనిమిదేళ్లు పట్టినట్లు వెల్లడించారు. 3,169 క్యారెట్ల బరువున్న ఒకే రూబీ రాయితో ఈ కిరీటాన్ని తయారు చేసినట్లు చెప్పారు. ప్రపంచంలోనే ఈ రకమైన మొదటి కిరీటం ఇది అని తెలిపారు.

సోరస్, అదానీ అంశాలపై

పార్లమెంట్‌లో గందరగోళం

న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): లోక్‌సభలో గురువారం కూడా గందరగోళం నెలకొన్నది. సభ ప్రారంభమైన క్షణం నుంచి అధికార, విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. దీంతో సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత మరోసారి 2 గంటల వరకు వాయిదా వేశారు. అమెరికా వ్యాపారవేత్త జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ పార్టీకి లింకు ఉన్నట్లు బీజేపీ ఆరోపించగా, అదానీ అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇరు వైపుల సభ్యుల నినాదాలతో సభ హోరెత్తింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తర్వాత.. జీరో అవర్‌లో ప్రతిష్టంభన మొదలైంది. ఎంపీ జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, బీజేపీకి లింకులు ఉన్నట్లు ఆరోపించారు. అయితే ఆ వ్యాపారవేత్త పేరును రికార్డుల్లో చేర్చడం లేదని ప్రభుత్వం తెలిపింది. దీంతో విపక్ష సభ్యులు ఆందోళన ఉధృతం చేశారు. కాంగ్రెస్ నేతలకు, జార్జ్ సోరస్‌కు లింకులు ఉన్నట్లు బీజేపీ నేత నిశీకాంత్ దూబే ఆరోపించారు. ఇండియాను నిర్వీర్యం చేసేందుకు సోరస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తోందని విమర్శించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత ఒంటి గంట, ఆ తర్వాత రెండు గంటల వరకు సభను వాయిదావేశారు.

కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు

పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!

దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): దేశ వ్యాప్తంగా పలుచోట్ల వివిధ ప్రార్థనా స్థలాల్లో నిర్వహిస్తున్న సర్వేలు ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తున్న తరుణంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏ కోర్టులోనూ ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించిన పిటిషన్లు తీసుకోరాదని, అలాగే ఎలాంటి ఆదేశాలు జారీ చేయరాదని స్పష్టం చేసింది. ప్రార్థనా స్థలాల చట్టం-1991కి సంబంధించి అనుకూలంగా, ప్రతికూలంగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించి బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఆయనతోపాటు వివిధ పార్టీల నాయకులు జితేంద్ర అహ్వాద్, శరద్‌పవార్, మనోజ్ కుమార్ ఝా తదితరులు కూడా వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్రం ప్రతిస్పందన తర్వాత ఇతర పార్టీలు రీజాయిండర్ దాఖలు చేయటానికి మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఆ తర్వాతే ఈ విషయంపై విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఈ అంశానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల్లోనూ ఎలాంటి తీర్పులు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వరాదని అన్ని జిల్లా కోర్టులు, హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశించింది. ఈ సందర్భంగా జ్ఞానవాపి, మధుర షాహీ ఈద్గా, సంభల్ మసీదు అంశాలను ప్రస్తావించింది. కేంద్రం తన స్పందనను తెలియజేసే వరకు ఈ అంశంపై నిర్ణయం తీసుకోలేమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది.1991 ప్రార్థనా స్థలాల చట్టం ఏదైనా ప్రార్థనా స్థలాన్ని మార్చటాన్ని నిషేధిస్తుంది. అయితే 1947 ఆగస్టు 15న ఉన్న ఏ ప్రార్థనా స్థలం ఏదైనా అలాగే కొనసాగేందుకు అనుమతిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రార్థనా స్థలాల చట్టం 1991ని పరిశీలిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. అయితే విచారణ చేయకుండా ఆదేశాలు జారీ చేయరాదంటూ ఇచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను హిందువుల తరఫున న్యాయవాదులు వ్యతిరేకించారు.

ఓటర్లను ఆకర్షించేందుకు

ఆప్ హామీల వర్షం

ఎన్నికల్లో గెలిస్తే ప్రతి మహిళకు రూ.2,100

న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడు పెంచింది. ఓటర్లను ఆకట్టుకు నేందుకు అనేక హామీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే ఆటో డ్రైవర్లకు ఐదు కీలక హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మహిళలకు ఆమ్ ఆద్మీ పార్టీ గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఎన్నికల్లో ఆప్‌ను గెలిపిస్తే 18 ఏళ్ల పైబడిన ప్రతి మహిళకూ నెలకు రూ.2,100 అందజేస్తామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. గురువారం సీఎం అతిశీతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'ప్రతి మహిళకు రూ.1,000 ఇస్తామని గతంలో హామీ ఇచ్చాము. అయితే, కొంతమంది మహిళలు నా వద్దకు వచ్చి ద్రవ్యోల్బణం కారణంగా రూ.1,000 సరిపోవడం లేదని చెప్పారు. అందుకే వారి అభ్యర్థన మేరకు 18 ఏళ్ల పైబడిన మహిళలందరికీ నెలకు రూ.2,100 ఇస్తాం' అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలోకే ఈ మొత్తాన్ని జమ చేయనున్నట్లు వెల్లడించారు.

అణువిద్యుత్ ఉత్పత్తిలో ముందున్నాం

60ఏళ్లలో సాధించలేనిది.. రెండు దశాబ్ధాల్లో సాధించాం

కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): భారత అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గత దశాబ్ద కాలంలో 2014లో 4,780 మెగావాట్ల నుంచి 2024 నాటికి 8,081 మెగావాట్లకు చేరుకుందని కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2031-32 నాటికి అణుశక్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగి 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది అణు విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, అనేక ఇతర ప్రాజెక్టులు ప్రీ-ప్రాజెక్ట్ దశలో ఉన్నాయని, అణుశక్తి సామర్థ్యాన్ని విస్తరించడంలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. 10 అణు రియాక్టర్లకు పెద్దమొత్తంలో ఆమోదం, పెరిగిన నిధుల కేటాయింపులు, ప్రభుత్వ రంగ సంస్థలతో సహకారం, పరిమిత ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో సహా అనేక కార్యక్రమాల వల్ల అణు విద్యుత్ ఉత్పత్తి పెరిగిందన్నారు. గడిచిన 60 ఏళ్లలో సాధించలేనిది, గత రెండు దశాబ్ధాల్లో సాధించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ రంగం వంటి వివిధ రంగాలలో అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే ఆయన థోరియంపై కూడా మాట్లాడారు. భారత్ దేశంలో 21 శాతం థోరియం నిల్వలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భారత్ యురేనియంపై ఆధారపడడం తగ్గించాలని చూస్తుందని.. అందుకే భవానీ ప్రాజెక్టు ద్వారా థోరియం నిల్వలను అన్వేషిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.గత 10 ఏళ్లలో భారతదేశం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు అయినట్లు, 2031-32 నాటికి మూడు రెట్లు పెంచాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. 2031-32, 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.2014 తర్వాత రాజకీయ నాయకత్వం అందించిన ఎనేబుల్ పరిసరాలు కీలకంగా మారినట్లు వెల్లడించారు.

ఐటీలో విప్లవాత్మక మార్పులు

ఃమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి,డిసెంబర్ 12 (ఋషి ప్రతినిధి): గూగుల్ ఒప్పందం రాష్ట్రానికి శుభ పరిణామం, ఐటీలో విప్లవాత్మక అభివృద్ధి నాంది అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఐటీ మంత్రి నారా లోకేష్ చేసిన కృషితో గూగుల్ కంపెనీ విశాఖపట్నానికి వస్తోందని తెలిపారు. ఏఐ రంగంలో ఏపీ తొలి అడుగు వేయబోతుందని అన్నారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వనుందని తెలిపారు. విద్యార్థులు, డెవలపర్లకు ఏఐ ఆధారిత నైపుణ్యాల కోసం 10వేలమందికి గూగుల్ ఎసెన్షియల్ పేరుతో నైపుణ్య శిక్షణ కోర్సు అందిస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. ఆంధ్రప్రదేశ్‌తో కీలక భాగస్వామిగా ఉంటామని ప్రఖ్యాత ఐటీ దిగ్గజం గూగుల్ ప్రకటించింది. విశాఖపట్నంలో గూగుల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) సేవలు అందించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (జీజీఏఐ) వైస్ ప్రెసిడెంట్ వికాశ్ కోలే బృందం సమావేశమైంది. చంద్రబాబు, లోకేశ్ సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు చేశారు. పెట్టుబడులు ఏ స్థాయిలో పెట్టాలనుకుంటున్నారు, విశాఖ సహా రాష్ట్రంలోని ఇతర ప్రదేశాల్లో ఎక్కడెక్కడ తమ కేంద్రాలను ఏర్పాటు చేయాలనుకుంటున్నారో వికాస్ వెల్లడించారు. ఈ నెల ఐదో తేదీన రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ చేసుకున్న ఒప్పందం, ఆ తర్వాత విశాఖలో వికాస్ పర్యటన గురించి చర్చ జరిగింది. అమెరికా పర్యటనలో గూగుల్‌ను మంత్రి లోకేశ్ సందర్శించడం, రాష్ట్రానికి ఏఐ సేవలు అందించాలంటూ ఆహ్వానించడం వంటి అంశాలూ ప్రస్తావనకు వచ్చాయి. రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరిస్తామని, త్వరలో వివరాలు వెల్లడిస్తామని వికాస్ వెల్లడించారు. మంత్రి లోకేశ్, సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఐటీ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్‌తో జరిపిన సంప్రదింపుల తర్వాత రాష్ట్రంతో వ్యూహాత్మకంగా కలసి ముందుకు వెళ్లాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో గూగుల్ కార్యకలాపాలను చేపట్టడం, అందునా విశాఖలో కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై లోకేశ్ సంతోషం వ్యక్తం చేశారు.

ప్రాంతీయ పార్టీలను అణచివేసేందుకే జమిలి

-తమిళనాడు సీఎం స్టాలిన్ విమర్శ

చెన్నై, డిసెంబర్ 12: జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తప్పుబట్టారు. అసాధ్యమైన, ప్రజా వ్యతిరేకమైన "వన్ నేషన్.. వన్ ఎలక్షన్' ప్రాంతీయ పార్టీల గొంతు అణిచివేస్తుందని మండిపడ్డారు. జమిలి ఎన్నికలు భారత సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తాయన్నారు. ఈ బిల్లును కేబినెట్ ఆమోదించడాన్ని క్రూరమైన చర్యగా అభివర్ణించారు. భారత ప్రజాస్వామ్యంపై జరుగుతున్న ఈ దాడిని యావత్ ప్రజానీకం ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు స్టాలిన్ ' ఎక్స్'లో పోస్టు చేశారు. 'కేంద్ర కేబినెట్ జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు ఆమోద ముద్రవేసింది. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ప్రాంతీయ పార్టీల గొంతు నొక్కేసేలా ఉంది. మనమంతా దీనిని ప్రతిఘటించాలి' అని పేర్కొన్నారు.

పిల్లలు వద్దు అంటున్న జపాన్ మహిళలు

టోక్యో, డిసెంబర్ 12ఐ భారత్, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జనాభా పెరుగుతుంటే, కొన్ని చిన్న దేశాల్లో బర్త్ రేట్ ఘోరంగా పడిపోతోంది. ముఖ్యంగా ఆసియాలో ఎంతో అభివృద్ధి చెందిన జపాన్‌లో జనాభా రేటు బాగా క్షీణిస్తోంది. ఇక్కడ మరణాల రేటు ఎక్కువగా జననాల రేటు చాలా తక్కువగా నమోదవుతోంది. జపాన్ యువత పెళ్లి చేసుకోవడానికి పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. పెళ్లి చేసుకున్నా పిల్లల్ని కనడం లేదు. నిరుద్యోగం, అధిక జీవన వ్యయం, ఇతర కారణాలతో జపనీయులు పిల్లలు వద్దనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఒక కొత్త అధ్యయనం షాకింగ్ విషయాలను బయట పెట్టింది. జపాన్‌లో 2005లో జన్మించిన ప్రతి 3 ముగ్గురు మహిళల్లో ఒకరు తమ జీవితం మొత్తంలో పిల్లల్ని కనకపోవచ్చని ఈ అధ్యయనం చెబుతోంది. జపాన్‌కు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాప్యులేషన్ అండ్ సోషల్ సెక్యూరిటీ రిసెర్చ్ ఈ అధ్యయనం నిర్వహించింది. ఈ స్టడీ, దేశంలోని మహిళల వివాహ వయసు, సంతానోత్పత్తి రేట్లు వంటి అంశాలను విశ్లేషించింది. 2005లో జన్మించిన మహిళల్లో 33.4% మంది పిల్లలు లేకుండానే జీవిస్తారని అధ్యయనం అంచనా వేసింది.

నయనతారకు మద్రాసు హైకోర్టు నోటీసులు

'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్ ఇటీవలే మద్రాసు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై దావా వేశారు. దీనిపై తాజాగా మద్రాసు హైకోర్టు విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై జనవరి 8వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు నయన్ దంపతులతోపాటు నెట్‌ఫ్లిక్స్‌కు నోటీసులు జారీ చేసింది. విఘ్నేష్ దర్శకత్వంలో వహించిన 'నానుమ్ రౌడీ

దాన్'(2016) సినిమా నయన్ జీవితంలో కీలకం. ఆ సినిమా సమయంలోనే వారిద్దరూ ప్రేమలో పడ్డారు. అందుకే అందులోని సన్నివేశాలను, పాటలను డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో.. దానికి సంబంధించిన ఎన్‌వోసీ(అనుమతి పత్రం) కోసం ఆ చిత్ర నిర్మాతైన హీరో ధనుష్‌ని డాక్యుమెంటరీ మేకర్స్ సంప్రదించారు. రెండేళ్లపాటు పోరాడినా ధనుష్ మాత్రం అందుకు అనుమతి ఇవ్వలేదు. డాక్యుమెంటరీ స్ట్రీమింగ్‌కి వస్తున్న నేపథ్యంలో రీసెంట్‌గా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లో 'నానుమ్ రౌడీ దాన్' సినిమాలోని మూడు సెకన్ల క్లిప్స్ ఉండటంతో, అందుకు నష్టపరిహారంగా 10కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తూ నయనతార టీమ్‌కు ధనుష్ లీగల్ నోటీసులు పంపారు. దాంతో మనసు నొచ్చుకున్న నయనతార.. ధనుష్‌కు భారీ లెటర్‌ని రాసింది. ఇందులో ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. దీంతో ఆగ్రహించిన ధనుష్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నయన్ దంపతులపై దావా వేశారు.

మీడియాకు సాయిపల్లవి స్ట్రాంగ్ వార్నింగ్

అగ్ర కథానాయిక సాయి పల్లవి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ప్రేమమ్, ఫిదా, గార్గి సినిమాలతో తనకంటూ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ.. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమా చేస్తుంది. అయితే సాయి పల్లవి వెజిటేరియన్ అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే చాలా ఇంటర్వ్యూలో ఈ విషయం గురించి ప్రసావించింది. అయితే తాజాగా బాలీవుడ్ రామాయణం సినిమా కోసం సాయి పల్లవి నాన్ వెజ్ మానేస్తుందంటూ తమిళ మీడియా ఒక కథనం ప్రచురించింది. దీంతో ఈ విషయం వివాదం అవ్వగా.. దీనిపై సాయి పల్లవి స్పందిస్తూ.. మీడియాకు వార్నింగ్ ఇచ్చింది. తమిళ అగ్ర మీడియా రామాయణ్ సినిమా గురించి రాస్తూ.. "సాయి పల్లవి ఇప్పుడు బాలీవుడ్‌లో రామాయణం అనే ప్రాజెక్ట్‌లో నటించబోతుంది. దీనికోసం షూటింగ్ ముగిసే వరకు ఎలాంటి నాన్ వెజ్ ముట్టుకోకుడదని తాను నిర్ణయించుకున్నట్లు తెలిపింది. అలాగే మంసాహారం తినకుండ విదేశాలకు వెళ్లినప్పుడు తనతో పాటు చెఫ్‌ను కూడా వెంట తీసుకువెళుతుంది. ఈ చెఫ్ సాయిపల్లవి కోసం వెజ్ డిన్నర్ తయారు చేస్తారు" అంటూ రాసుకోచ్చింది. అయితే దీనిపై ఘాటుగా స్పందించింది సాయి పల్లవి చాలా సార్లు, దాదాపు ప్రతిసారి.. నా మీద వచ్చే పుకార్లు లేదా తప్పుడు వార్తలను పట్టించుకోను. ఈ విషయం దేవునికి కూడా తెలుసు. ముఖ్యంగా నా సినిమా రిలీజ్‌లు, అనౌన్స్‌మెంట్‌లు వచ్చినప్పుడు ఇలాంటివి ఎక్కువగా వ్యాపిస్తాయి. అయితే ప్రతిసారి ఇలా అవుతుంటే మాత్రం స్పందించక తప్పదు. నెక్ట్స్ టైం ఇలాంటి తప్పుడు వార్తలను అగ్ర మీడియాలు కానీ వాటికి చెందిన సోషల్ మీడియా పేజీలు కానీ ప్రచురిస్తే నా తరపు నుంచి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అంటూ సాయి పల్లవి రాసుకోచ్చింది.

నేను శాఖాహారినే

ప్రేమమ్, ఫిదా సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది కోలీవుడ్ భామ సాయిపల్లవి. తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ భామ శ్యామ్ సింగరాయ్ సినిమాతో హిందీలో కూడా ఎంట్రీ ఇచ్చింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న సాయిపల్లవి ఓ సినిమా షూటింగ్ సందర్భంగా జపాన్‌లో తనకెదురైన ఓ సంఘటనను అందరితో షేర్ చేసుకుంది. చిట్‌చాట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. జపాన్‌లో ఒక నెలపాటు షూటింగ్ చేశా. అక్కడ శాఖాహారం దొరకలేదు. శాఖాహారంలో కూడా చికెన్ బ్రాత్ వాటర్‌తో వండారా..? అయితే నేను తినను ఫర్వాలేదన్నా.. ఎందుకంటే ఒక జంతువు చంపి తినడంలో వచ్చే ఆరోగ్యం నాకొద్దనిపిస్తుంది. అందుకే నేనెప్పటికీ శాఖాహారినే. నేనెక్కడికెళ్లినా శాఖాహారినే. ఓ జీవి చనిపోతే నేను తట్టుకోలేనంది. ఇంకో వ్యక్తిని హర్ట్ చేయడం.. పబ్లిక్‌గా ఇబ్బంది పెట్టానంటే నాకు నేను వెళ్లి ఏం అనుకోకండి అని చెప్తా. నాకు ఎక్కడినుంచి వచ్చిందో తెలియదు. నా ఎమోషన్స్ విషయంలో ఎప్పుడూ కాంప్రమైజ్ అవ్వను. రోజూ మెడిటేషన్ చేయకపోతే కొంచెం అన్‌బ్యాలెన్స్ (అసమతుల్యం)గా ఉన్నట్టు అనిపిస్తుందంటూ చెప్పుకొచ్చింది. ఇటీవలే అమరన్‌తో గ్రాండ్ సక్సెస్ అందుకున్న సాయిపల్లవి ప్రస్తుతం నాగచైతన్యతో తండేల్ సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ 2025 ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఒకానొక బంధంతో ఒక్కటైన కీర్తిసురేశ్ ఆంథోని తటిల్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ -ఆంథోని తటిల్ వివాహబంధంతో ఒక్కటయ్యారు. సౌతిండియా సంప్రదాయ పద్ధతిలో కీర్తిసురేశ్ మెడలో మూడు ముళ్లు వేశాడు ఆంథోని తటిల్. కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న కీర్తిసురేశ్ దంపతులకు కుటుంబసభ్యులు, ఇండస్ట్రీ ప్రముఖులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో వధూవరులిద్దరు మెరిసిపోయారు. కొత్త జీవితాన్ని మొదలుపెడుతున్న క్షణాలకు సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. హ్యాష్‌ట్యాగ్ జత చేసింది కీర్తిసురేశ్. బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్‌తో కలిసి కీర్తిసురేశ్ నటిస్తోన్న బేబిజాన్ సినిమా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. కీర్తిసురేశ్‌కు ఇది హిందీలో తొలి సినిమా.

అమ్మతో హ్యాపీనెస్ మార్నింగ్



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటించిన మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్2. సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన ఈ మూవీ డిసెంబర్ 5న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. ఓపెనింగ్ డే నుంచి నేటి వరకు వసూళ్ల వర్షంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ చిత్రం కేవలం 7 రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లోకి ఎంటరై రికార్డ్ వసూళ్లతో బాక్సాఫీస్‌పై దండయాత్ర చేస్తోంది. ఈ నేపథ్యంలో విజయోత్సవాల్లో పాల్గొనేందుకు అల్లు అర్జున్ టీం ఢిల్లీకి పయనమైంది. ఈ సందర్భంగా గురువారం ఉదయాన్నే తన తల్లి నిర్మలతో కలిసి ఉన్న ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు బన్నీ. ఎంత అందమైన ఉదయం.. బిగ్ డే.. అందమైన ప్రారంభం.. అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. అద్భుతమైన విజయాన్ని అందుకున్న కొడుకును చూసి నిర్మల గర్వంగా ఫీలవుతూ సంతోషంలో కనిపించగా.. మరోవైపు తన తల్లిని చూసి ఆనందంలో మునిగిపోయాడు బన్నీ.

20న ప్రేక్షకుల ముందుకు ఉపేంద్ర

వినూత్న కథాంశాలను ఎంచుకొని సినిమాలు చేస్తుంటారు కన్నడ అగ్రనటుడు ఉపేంద్ర. ఆయన పోషించే పాత్రలు కూడా విలక్షణంగా అనిపిస్తాయి. ఈ నేపథ్యంలో ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న పీరియాడిక్ ఫాంటసీ చిత్రం 'యూఐ'పై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. లహరి ఫిల్మ్స్ పతాకంపై జి.మనోహరన్, కేపీ శ్రీకాంత్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తయింది. యూ/ఏ సర్టిఫికెట్ లభించింది.

ముఫాసాలో సత్యదేవ్ వాయిస్

హాలీవుడ్ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ ది లయన్ కింగ్‌కు ప్రీక్వెల్‌గా వస్తోంది ముఫాసా: ది లయన్ కింగ్. అకాడమీ అవార్డ్ విజేత బేరీ జెంకిన్స్ దర్శకత్వం వహించిన ఈ మూవీ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా సందడి చేయనుంది. ఈ సినిమాలో వన్ ఆఫ్ కీ రోల్ టాకా (సింహం) పాత్రకు సత్యదేవ్ వాయిస్ ఓవర్ అందించాడు. బ్రతికిపోయాం.. మనల్ని కాపాడింది నేనే.. టాకా పాత్రకు వాయిస్ ఓవర్ అందించిన వీడియోను సత్యదేవ్ షేర్ చేశాడు. అంతేకాదు ముఫాసా ది లయన్ కింగ్ సినిమాకు పనిచేయడం పట్ల తన ఎక్జయిట్‌మెంట్‌ను అందరితో షేర్ చేసుకున్నాడు. నాకు లయన్ కింగ్ అంటే చాలా ఇష్టం. ఎప్పుడూ ఆ సినిమా చూసినప్పుడల్లా.. అందులో ఏదో ఒక పాత్రకు నేను వాయిస్ ఇవ్వాలని అనుకునేవాడిని. యానిమేషన్ సినిమాకు ఎప్పుడూ వాయిస్ ఇవ్వలేదు. కానీ తొలిసారి ఇచ్చాను. చాలా సంతోషంగా ఉంది.. అంటూ షేర్ చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీ తెలుగు వెర్షన్‌లో ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు వాయిస్ అందించాడని తెలిసిందే. హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు బాలీవుడ్ యాక్టర్ షారుఖ్ ఖాన్ వాయిస్ ఓవర్ అందించాడు.

వైరల్‌గా మంచులక్ష్మి పోస్ట్

మంచు లక్ష్మి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. సందేశాత్మక పోస్ట్‌లు పెడుతుంటారు. వృత్తి, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు నెటిజన్లతో పంచుకుంటూ ఉంటారు. అయితే, ప్రస్తుతం మంచు కుటుంబంలో తీవ్ర గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల వేళ మంచు లక్ష్మి పెడుతున్న పోస్ట్‌లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నిన్న తన కుమార్తె నిర్వాణ నవ్వులు చిందిస్తున్న వీడియో షేర్ చేస్తూ.. పీస్ అని క్యాప్షన్ ఇచ్చిన మంచు లక్ష్మి.. ఇవాళ ఓ మోటివేషన్ కొటేషన్ పంచుకున్నారు. 'ఈ ప్రపంచంలో ఏదీ మనది కానప్పుడు.. ఏదో కోల్పోతావనే భయం నీకెందుకు' అంటూ ఓ రచయిత రాసిన సందేశం షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

ఓపెనర్‌గా రోహిత్ శర్మ!

ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. గబ్బా వేదికగా శనివారం నుంచి ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించి 295 పరుగుల భారీ తేడాతో గెలిచిన టీమిండియా.. అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్‌లో మాత్రం 10 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. దాంతో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. ఈ నేపథ్యంలోనే గబ్బా వేదికగా జరిగే మూడో టెస్ట్ ఇరు జట్లకు కీలకమైంది. ఈ సిరీస్‌పై పట్టు బిగించాలంటే ఈ మ్యాచ్ గెలవడం టీమిండియాకు అత్యవసరం. ఈ క్రమంలోనే మూడో టెస్ట్ గెలవడానికి కావాల్సిన వ్యూహాలను టీమిండియా మేనేజ్‌మెంట్ రెడీ చేస్తోంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఓపెనర్‌గానే ఆడించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్ట్‌కు దూరమైన రోహిత్ శర్మ.. రెండో టెస్ట్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. కానీ ఓపెనర్‌గా కాకుండా మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. తొలి టెస్ట్‌లో కేఎల్ రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో రోహిత్‌ను మిడిలార్డర్‌లో ఆడించారు. కానీ రెండు ఇన్నింగ్స్‌ల్లో హిట్ మ్యాన్ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. మరోవైపు రాహుల్ సైతం ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. దాంతో రోహిత్ శర్మను ఓపెనర్‌గానే కొనసాగించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. గురువారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో రోహిత్ శర్మ బ్యాటింగ్ చూస్తే ఈ విషయం అర్థమైంది. ఈ నెట్ సెషన్‌లో రోహిత్ కొత్త బంతితోనే ప్రాక్టీస్ చేశాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో కొత్త బంతిని ఎదుర్కొన్నాడు. ఇన్ స్వింగ్, ఔట్ స్వింగ్‌తో పాటు బౌన్సర్లను ప్రాక్టీస్ చేశాడు. స్టంప్ లైన్ డెలివరీలను కూడా ఆడాడు. ప్రస్తుతం రోహిత్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. గత 12 టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ రెండు సార్లు మాత్రమే 20 ప్లస్ రన్స్ చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉండగా.. 8 సింగిల్ డిజిట్ స్కోర్లు ఉన్నాయి. రోహిత్ శర్మ ఓపెనర్‌గా ఆడితే.. రాహుల్ మిడిలార్డర్‌లో ఆడనున్నాడు.

ఆస్ట్రేలియాతో టీమిండియా అమీతుమీ

ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. గబ్బా వేదికగా శనివారం నుంచి ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించి 295 పరుగుల భారీ తేడాతో గెలిచిన టీమిండియా.. అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్‌లో మాత్రం 10 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. దాంతో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. ఈ నేపథ్యంలోనే గబ్బా వేదికగా జరిగే మూడో టెస్ట్ ఇరు జట్లకు కీలకమైంది. ఈ సిరీస్‌పై పట్టు బిగించాలంటే ఈ మ్యాచ్ గెలవడం టీమిండియాకు అత్యవసరం. ఈ క్రమంలోనే మూడో టెస్ట్ గెలవడానికి కావాల్సిన వ్యూహాలను టీమిండియా మేనేజ్‌మెంట్ రెడీ చేస్తోంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఓపెనర్‌గానే ఆడించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్ట్‌కు దూరమైన రోహిత్ శర్మ.. రెండో టెస్ట్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. కానీ ఓపెనర్‌గా కాకుండా మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. తొలి టెస్ట్‌లో కేఎల్ రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో రోహిత్‌ను మిడిలార్డర్‌లో ఆడించారు. కానీ రెండు ఇన్నింగ్స్‌ల్లో హిట్ మ్యాన్ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. మరోవైపు రాహుల్ సైతం ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. దాంతో రోహిత్ శర్మను ఓపెనర్‌గానే కొనసాగించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. గురువారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో రోహిత్ శర్మ బ్యాటింగ్ చూస్తే ఈ విషయం అర్థమైంది. ఈ నెట్ సెషన్‌లో రోహిత్ కొత్త బంతితోనే ప్రాక్టీస్ చేశాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో కొత్త బంతిని ఎదుర్కొన్నాడు. ఇన్ స్వింగ్, ఔట్ స్వింగ్‌తో పాటు బౌన్సర్లను ప్రాక్టీస్ చేశాడు. స్టంప్ లైన్ డెలివరీలను కూడా ఆడాడు. ప్రస్తుతం రోహిత్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. గత 12 టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ రెండు సార్లు మాత్రమే 20 ప్లస్ రన్స్ చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉండగా.. 8 సింగిల్ డిజిట్ స్కోర్లు ఉన్నాయి. రోహిత్ శర్మ ఓపెనర్‌గా ఆడితే.. రాహుల్ మిడిలార్డర్‌లో ఆడనున్నాడు.

హిట్ మ్యాన్ టెస్ట్ క్రికెటర్ కాదు

సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ డారిల్ కల్లినన్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ డారిల్ కల్లినన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ ఫిట్‌గా లేడని, అధిక బరువుతో ఉన్నాడని విమర్శించాడు. టెస్ట్ క్రికెట్ ఆడే సామర్థ్యం హిట్ మ్యాన్‌కు లేదని అభిప్రాయపడ్డాడు. అంతేకాకుండా రోహిత్ శర్మ ఫ్లాట్ వికెట్‌పై మాత్రమే ఆడగలడని, బౌన్సీను ఆడలేడని తెలిపాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో దారుణంగా విఫలమైన రోహిత్.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనూ అదే వైఫల్యాన్ని కొనసాగిస్తున్నాడు. వ్యక్తిగత కారణాలతో పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌కు దూరమైన రోహిత్.. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. ఈ పింక్ బాల్ మ్యాచ్‌లో రోహిత్ రెండు ఇన్నింగ్స్‌ల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఓ స్పోర్ట్స్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రోహిత్ శర్మపై డారిల్ కల్లినన్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. 'ఒకసారి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని గమనిస్తే ఇద్దరి మధ్య ఉన్న ఫిజికల్ కండిషన్ ఏంటో అర్థమవుతోంది. రోహిత్ శర్మ అధిక బరువుతో ఉన్నాడు. అతను ఏ మాత్రం లాంగ్ టర్మ్ క్రికెటర్ కాదు. నాలుగు, ఐదు రోజుల టెస్ట్ సిరీస్ ఆడేందుకు రోహిత్ సరైన ఫిజికల్ కండిషన్‌తో లేడు. భారత కండిషన్స్‌తో పాటు ఫ్లాట్ వికెట్స్ మాత్రమే రోహిత్ ఆడగలడు. బౌన్సీను సమర్థవంతంగా ఎదుర్కోలేడు.'అని డారిల్ కల్లినన్ చెప్పుకొచ్చాడు.

ప్రాక్టీస్ సెషన్‌లో బుమ్రా లెగ్ స్పిన్

జస్‌ప్రీత్ బుమ్రా కొత్త అవిష్కరణతో ఆస్ట్రేలియా తలపడే మూడో టెస్ట్‌కు ముందు అందరి దృష్టిని ఆకర్షించాడు. బ్రిస్బేన్‌లో శనివారం ప్రారంభం కానున్న మూడో టెస్ట్ మ్యాచ్‌కు ముందు ప్రాక్టీస్ సెషన్‌లో బుమ్రా రెండు లెగ్ స్పిన్ డెలివరీలను బౌలింగ్ చేస్తూ తన బౌలింగ్ శైలిలో కొత్త మలుపును చూపించాడు. జర్నలిస్ట్ భరత్ సుందరేశన్ పోస్ట్ చేసిన వీడియోలో, బుమ్రా తన సాధారణ ఫాస్ట్ బౌలింగ్‌కు పక్కన, చిన్న రన్-అప్‌తో లెగ్ స్పిన్ బౌలింగ్ చేశాడు. ఇదిలా ఉండగా, రెండో టెస్టులో కొంత ఇబ్బంది పడిన తరువాత, బుమ్రా తన ఫిట్‌నెస్‌పై సందేహాలను తొలగిస్తూ, రాహుల్, యశస్వి జైస్వాల్‌లతో ప్రాక్టీస్ సమయంలో గొప్ప బౌలింగ్ ప్రదర్శన ఇచ్చాడు. ఇది అతని పూర్తి ఫిట్‌నెస్‌ను, మూడో టెస్టులో అతను కీలకంగా ఉండగల సామర్థ్యాన్ని చూపింది. అడిలైడ్ పింక్-బాల్ టెస్టులో భారత్ బ్యాటింగ్ విఫలమైన తర్వాత, జట్టు మూడో టెస్టులో విజయంతో సిరీస్ ఆధిపత్యాన్ని అందుకోవాలని కోరుకుంటోంది.

షమి పునరాగమనంపై అనిశ్చితి

భారత క్రికెట్ జట్టుకు ఒక ముఖ్యమైన సమస్యగా మహ్మద్ షమీ ఫిట్‌నెస్ నిలుస్తోంది. అతని మోకాలి వాపు సమస్యలు, ఫిట్‌నెస్ ఆందోళనల కారణంగా అతన్ని త్వరగా ఆస్ట్రేలియాకు పంపడం కష్టంగా మారింది. రోహిత్ శర్మ కూడా 100% ఫిట్‌నెస్ హామీ లేకుండా షమిని జట్టులోకి తీసుకోలేనని వెల్లడించారు. అయినప్పటికీ, అతని పునరాగమనంపై నిర్ణయం తీసుకోవడం ఇంకా అనిశ్చితంగా ఉంది. 2024లో భారత క్రికెట్ జట్టుకు ఎదురయ్యే అనేక సమస్యల్లో మహ్మద్ షమీ ఫిట్‌నెస్ ఒకటి. భారత జట్టులో పేస్ బౌలింగ్ బలోపేతం అవసరం కావడంతో, షమీ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్నారు. అయితే, ప్రస్తుతం అతని మోకాలి సమస్యలు, ఫిట్‌నెస్ ఆందోళనల కారణంగా అతన్ని త్వరగా ఆస్ట్రేలియాకు పంపడం కుదరట్లేదు. రోహిత్ శర్మ, షమీ గురించి మాట్లాడుతూ, అతనిపై 100% ఫిట్‌నెస్ హామీ ఇచ్చే వరకు జట్టులోకి తీసుకోదానికి ఇష్టపడం లేదని పేర్కొన్నాడు. షమీ పై ఒత్తిడి లేకుండా, మునుపటి ఆట తర్వాత అతను ఎలా తిరిగి పుంజుకుంటాడో, నిపుణులు అతనిని పర్యవేక్షిస్తున్నారని కూడా చెప్పారు. రోహిత్ గమనించినట్లుగా, షమీకి 100% ఫిట్‌నెస్ సాధించాక మాత్రమే జట్టులో చేరే అవకాశం ఉంటుంది. షమీ ప్రస్తుతం బెంగాల్ జట్టు తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆడుతున్నాడు, కానీ ఆయన మోకాలి వాపు సమస్యలు కొనసాగుతున్నాయి. షమీ, ఐపీఎల్, రంజీ ట్రోఫీ వంటి పోటీ క్రికెట్‌లో తన నైపుణ్యాలను పునఃప్రదర్శించడానికి ప్రయత్నించినప్పటికీ, మోకాలి సమస్యలు అతని పరిమితులను పెంచుతున్నాయి. ఈ సమస్యల కారణంగా, అతని పునరాగమనంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం ఇంకా అనిశ్చితంగా ఉంది. భారత జట్టు ఇప్పటికే నూతనంగా జట్టులోకి వస్తున్న బౌలర్లతో మ్యాచ్ లు ఆడుతోంది. అయితే షమీ తిరిగి ఫిట్‌నెస్ సాధిస్తే, అతన్ని జట్టులో సమలిసే అవకాశాలు ఉండవచ్చు.

హ్యారీ బ్రూక్ అత్యుత్తమ ప్లేయర్

బ్రూక్ అన్ని ఫార్మాట్లలోనూ అదరగొట్టగలడు: రికీ పాంటింగ్

దశాబ్దానికిపైగా సత్తాచాటిన విరాట్ కోహ్లి, కేన్ విలియమ్సన్, జో రూట్, స్టీవ్ స్మిత్‌లను క్రికెట్ ప్రపంచం ఫ్యాబ్-4గా పిలుస్తుంటుంది. అత్యుత్తమ క్రికెటర్ అనే ప్రశ్నకు ఈ నలుగురిలో ఒక్కరి పేరే అత్యధికంగా జవాబుగా వినిపిస్తుంటుంది. అంతటి రీతిలో క్రికెట్ క్షేత్రంలో ఈ యోధులు సత్తాచాటారు. అయితే ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ అత్యుత్తమ క్రికెటర్ అంటూ కుర్రాడు పేరు చెప్పాడు. ప్రస్తుతం టెస్టుల్లో అత్యుత్తమ క్రికెటర్ ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ అని పాంటింగ్ పేర్కొన్నాడు. ఫ్యాబ్-4 కాకుండా తొలిసారి కొత్త పేరు తెరపైకి వచ్చింది. 25 ఏళ్ల ఇటీవల బ్రూక్ ఇటీవల టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి ఎగబాకాడు. జులై నుంచి టెస్టుల్లో నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగుతున్న జో రూట్‌ను అధిగమించి ఒక్క పాయింట్ ఆధిక్యంతో బ్రూక్ అగ్రస్థానానికి చేరాడు. 'ప్రస్తుత టెస్టు బ్యాటర్లలో హ్యారీ బ్రూక్ అత్యుత్తమ ప్లేయర్‌గా భావిస్తున్నా. జనరేషనల్ ప్లేయర్ అయిన అతన్ని గత ఐపీఎల్ వేలంలో దక్కించుకున్నాను. ప్రస్తుత టెస్టు ఫార్మాట్‌లో సత్తాచాటుతున్న బ్రూక్ అన్ని ఫార్మాట్లలోనూ అదరగొట్టగలడు" అని రికీ పాంటింగ్ అన్నాడు.

చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన..!

క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక వన్డే సెంచరీలు

వన్డే క్రికెట్లో స్మృతి మంధాన దెబ్బకు రికార్డులన్నీ చెల్లాచెదురయ్యాయి. ఇప్పటి వరకు ఎవరికీ సాధ్యం కానీ రికార్డును తన ఖాతాలో వేసుకుంది ఈ క్యూటీ. బుధవారం ఆస్ట్రేలియాతో జరిగిన మూడోవన్డేలో ఈ ఘనతను సాధించింది. భారత డాషింగ్ మహిళా బ్యాటర్ స్మృతి మంధాన దుమ్మురేపింది. మహిళా క్రికెట్లో వరల్డ్ రికార్డును నెలకొల్పి శభాష్ అనిపించింది. బుధవారం ఆస్ట్రేలియాతో జరిగిన 3వ వన్డేలో స్మృతి మంధాన ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచులో సెంచరీ (109 బంతుల్లో 105, 14 ఫోర్లు, 1 సిక్సర్) సాధించి మంధాన ఎవరికీ సాధ్యం కానీ రికార్డులు తన ఖాతాలో వేసుకుంది. ఒక క్యాలెండర్ ఇయర్ లో అత్యధిక వన్డే సెంచరీలు చేసిన బ్యార్ గా రికార్డు క్రియేట్ చేసింది. మంధాన అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో కలిపి 8000 పరుగులను పూర్తి చేసింది. మంధాన ఇప్పుడు అంతర్జాతీయ మహిళా క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలుగా రికార్డుల్లోకి ఎక్కింది. కేవలం 28 ఏళ్ల 146 రోజుల వయసులో స్మృతి ఈ ఘనత సాధించింది. 2024లో వన్డే ఫార్మాట్‌లో స్మృతి మంధానకు ఇది నాలుగో సెంచరీ. బెలిండా క్లార్క్, మెగ్ లానింగ్ వంటి చాలా మంది దిగ్గజ ఆటగాళ్లను వెనక్కి నెట్టింది. స్మృతి మంధాన కెరీర్‌లో ఇప్పటివరకు 91 వన్డేల్లో 3812 పరుగులు చేసి, 145 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల్లో 3568 పరుగులు చేసింది. ఇది కాకుండా, మంధాన తన కెరీర్‌లో ఇప్పటివరకు 7 టెస్ట్ మ్యాచ్‌లు కూడా ఆడింది. అందులో ఆమె 629 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా మహిళల జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌లో టీమిండియా ఘోర పరాజయంపై కెప్టెన్ హర్మన్‌ప్రీత్ తన ప్రకటనతో అందరినీ ఆశ్చర్యపరిచింది. బౌలింగ్ లో రాణించామని..ముఖ్యంగా అరుంధతి మంచి ఫెర్మామెన్స్ చూపించిందని చెప్పింది. ఈ టూర్‌లో తను బౌలింగ్, బ్యాటింగ్ చేసిన విధానం నుండి మనం చాలా నేర్చుకోవాలి. మేము తిరిగి వెళ్లి మొత్తం పర్యటనను విశ్లేషిస్తాము. మేము ఎక్కడ తప్పు చేశామో అర్థం చేసుకుంటాము. స్మృతి ఇన్నింగ్స్ అద్భుతంగా ఉంది. మేము కొన్ని చోట్ల మంచి ప్రదర్శన కనబరిచాము, కానీ మేము మా జోరును కొనసాగించలేకపోయాము. భవిష్యత్తులో మేము మరింత కష్టపడాలి అని హర్మన్ ప్రీత్ అన్నారు.

ఒకే దేశం.. ఒకే ఎన్నిక.. అదే జమిలి ఎన్నిక. అంటే.. లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం. ఈ జమిలి ఎన్నికల ప్రతిపాదన 1980లోనే వచ్చింది. జస్టిస్ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో జమిలి ఎన్నికలు జరగాలని సూచించింది. అయితే, ఆ సమయంలో వీలు కాలేదు. ప్రస్తుత బీజేపీ సర్కార్.. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారమే కేంద్ర క్యాబినెట్ ముందుకు సాగుతోంది.

జమిలి.. మహా సంగ్రామం

చేయాల్సిన రాజ్యాంగ సవరణలు

లోక్‌సభ, రాజ్యసభ కాలపరిమితికి సంబంధించిన ఆర్టికల్ 83 సవరణ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఐదేళ్ల గడువును నిర్దేశించే ఆర్టికల్ 172(1)ని సవరించాలి.

ఎమర్జెన్సీ లాంటి పరిస్థితుల సమయంలో సభ కాల పరిమితిని ఏడాదికి మించకుండా పార్లమెంటు చట్టం ద్వారా వీలు కల్పించే ఆర్టికల్ 83(2)కు సవరణ చేయాలి.

రాష్ట్ర అసెంబ్లీల రద్దు అధికారం గవర్నర్‌కు ఉండే ఆర్టికల్ 174 (2) (బి)కి సవరణ చేయాలి.

రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలనకు వీలు కల్పించే ఆర్టికల్ 356ను సవరించాలి.

లోక్‌సభను రద్దు చేసే రాష్ట్రపతికి అధికారాలిచ్చే ఆర్టికల్ 85 (2) (బి)ని సవరించాలి.

ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన ఆర్టికల్ 324ను కూడా సవరించాల్సి ఉంటుంది.

ఒకే దేశం.. ఒకే చట్టం.. ఒకే ఎన్నిక.. దేశాన్ని ఐక్యం చేయాలన్న సంకల్పంతో కేంద్రంలోని మోదీ సర్కారు ముందుకు సాగుతోంది. అందులోభాగంగానే జమిలి ఎన్నికలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, జమిలి ఎన్నికలు నిర్వహించ దం సాధ్యమా? నిర్వహిస్తే లాభాలేంటి? నష్టాలేంటి? అసలు ఇంతకుముం దు భారతదేశంలో జమిలి ఎన్నికలు జరిగాయా? ప్రపంచంలో ఏయే దేశాలు జమిలి ఎన్నికలు నిర్వహిస్తున్నాయి? తదితర అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశాలుగా మారాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం.. 2027లో జమిలి ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర కేబినెట్‌లో ఆమోదం పొందడమే కాకుండా.. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లును ఆమోదింపజేయాలని మోదీ సర్కారు కృతనిశ్చయంతో ఉంది. మోదీ ప్రధాని అయినప్పటి నుంచే బీజేపీ జమిలి అంశాన్ని సందర్భానుసారం లేవనెత్తుతోంది. 2014 బీజేపీ మేనిఫెస్టోలో జమిలి ఎన్నికల హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ దిశగా అడుగులు వేస్తోంది.

బీజేపీ పట్టుబట్టి మరీ..

జమిలి ఎన్నికలు నిర్వహిస్తే 77 శాతం మంది ప్రజలు ఒకే పార్టీకి లేదా ఒకే కూటమికి ఓటు వేసే అవకాశాలు ఉన్నాయని పబ్లిక్ పాలసీ మేథో సంస్థ ఐడీఎఫ్‌సీ చేసిన సర్వేల్లో తేలింది. అదే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఆరు నెలల గ్యాప్‌తో నిర్వహిస్తే ఒకే పార్టీని ఎన్నుకొనే అవకాశాలు 61 శాతానికి తగ్గిపోతాయట. ఏడాది గ్యాప్‌తో ఎన్నికలు జరిగితే ప్రభావం మరింత తగ్గే అవకాశాలు ఉంటాయట. 1952 నుంచి 2019 వరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను విశ్లేషించి ఆ సంస్థ ఓ నివేదికను తయారుచేసిందది. జాతీయ అంశాల ప్రాతిపదికన ఓటు వేస్తే.. అసెంబ్లీ ఎన్నికల్లోనూ దాని ప్రభావం ఉంటుందని సర్వే స్పష్టం చేసింది. ఈ అంశాలన్నింటినీ పరిశీలించిన మోదీ ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు చేపట్టింది.

జమిలి ఎన్నికలతో లాభాలు:

కొన్ని నివేదికల ప్రకారం.. 2019 లోక్‌సభ ఎన్నికలకు రూ. 60 వేల కోట్లు ఖర్చు అయ్యింది. ఇందులో అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ఎన్నికల సంఘం ఖర్చులు ఉంటాయి. దేశంలో ఏకకాలంలో ఎన్నికలు జరిగితే ఎన్నికల ఖర్చును తగ్గించవచ్చు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహిస్తే పాలనాపరమైన పనులపై ఎలాంటి ప్రభావం పడదని విశ్లేషకులు అంటున్నారు. రాష్ట్రాల్లో ఒక్కో సమయంలో ఎన్నికలు జరుగుతుండటంతో ప్రజాధనం వృథాతోపాటు, సంక్షేమ పథకాల అమలుపై ప్రభావం పడుతోందని చెప్తున్నారు. అంతేకాకుండా.. సమయం, సందర్భం లేకుండా వచ్చే ఎన్నికల కోడ్ వంటి సమస్యలు తప్పుతాయి. అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టేందుకు ప్రభుత్వాలకు అవకాశం ఏర్పడుతుంది. ఎన్నికల వ్యయం, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం చాలా తగ్గుతుంది. ఓటింగ్ శాతం పెరుగుతుంది. డబుల్ ఓటింగ్‌కు చెక్ పడుతుంది. ఒకే దఫాలో ఎన్నికలు పూర్తయ్యి పార్టీలకు నిర్వహణ ఖర్చు తగ్గుతుంది.

జమిలి ఎన్నికలతో నష్టాలు:

రాష్ట్రాల్లో దశాబ్దాలకొలది వేళ్లూనుకున్న ప్రాంతీయ పార్టీలు జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. ఏకకాలంలో ఎన్నికలు జరిగితే ప్రాంతీయ పార్టీల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని ఆయా పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే ప్రక్రియతో స్థానిక సంస్థల సమస్యలు పరిష్కారం కాకుండా పోయే ప్రమాదం ఉందని మరికొందరు అంటున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఓటర్లు ఒకే పార్టీకి పట్టం కట్టే అవకాశమూ లేకపోలేదని, తద్వారా స్థానిక పార్టీలు లేదా ప్రాంతీయ పార్టీల ఉనికే ప్రమాదంలో పడే అవకాశం ఉందని చెప్తున్నారు. అంతేకాకుండా, భారత్ వంటి అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం కష్టం. పారదర్శకతపై అనుమానాలు కలిగే అవకాశాలు ఉంటాయి. జమిలి ఎన్నికలపై పై రాజ్యాంగంలో ప్రస్తావన లేదు కాబట్టి, ఇప్పటికైతే ఇది రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగానికి సవరణ చేయాలి. గడువులోపే ప్రభుత్వాలు పడిపోతే జమిలి లక్ష్యం దెబ్బతింటుంది. అవిశ్వాసం ఎదుర్కొనే ప్రభుత్వాల విషయంలోనూ ఇది జరిగే చాన్స్ ఉంది. జమిలి ఎన్నికలతో జాతీయ పార్టీలకు మేలు జరుగుతుంది. జమిలి నిర్వహణకు భారీగా సిబ్బంది, ఈవీఎంలు, వీవీప్యాట్లు అవసరం అవుతాయి.

జమిలి ఎన్నికలు సాధ్యమేనా?

దేశంలోని 14 రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం పొందాల్సి ఉంది. ప్రస్తుతం దేశంలో చాలా రాష్ట్రాల్లో బీజేపీనే అధికారంలో ఉన్నది. కాబట్టి జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమేనని రాజకీయ నిపుణులు పేర్కొంటున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1957, 1962, 1967లో జమిలి ఎన్నికలే జరిగాయి. ఆ తర్వాత నుంచి పరిస్థితులు మారిపోయాయి. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూలిపోవడం, కొన్ని సందర్భాల్లో ముందే అసెంబ్లీని రద్దు చేయడం వంటి ఘటనల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ పద్ధతే మారిపోయింది. అయితే, ప్రస్తుతం జమిలి ఎన్నికలు బెల్జియం, స్వీడన్, సౌతాఫ్రికా వంటి దేశాల్లో జరుగుతున్నాయి.

హృదయ ఛాయ.. నమస్కారం

నమస్కారం అన్న పదం సంస్కృతం నుంచి వచ్చింది. సంస్కృతానికి చెందిన నమః అనే పదం నుంచి నమస్కారం అన్న పదం ఏర్పడిననది. సంస్కృతంలో నమః అంటే విధేయత ప్రకటించామని అర్థం. మనషులందరిలోనూ దైవత్వం ఉంటుందని హిందువులు నమ్ముతారు. దీనినే ఆత్మ అంటారు. నమస్కారం పెట్టడం అంటే ఒక వ్యక్తిలో ఉన్న ఆత్మ ఎదుటి వ్యక్తిలోని ఆత్మను గుర్తించి దానికి విధేయత ప్రకటించడం. ఇది అధ్యాత్మిక పరమైన వివరణ. శాస్త్రీయంగా చూస్తే నమస్కారం చేసేటప్పుడురెండు చేతుల వేలి కోసలు ఒకదానికొకటి తాకుతాయి.



మనం చేతి వేళ్ల కొనలకు కళ్ళు, చెవి, మెదడులతో సంబంధం ఉంటుంది. నమస్కారం చేసేటప్పుడు వేలి కొనలు పరస్పరం ఒత్తుకోవడం వలన కళ్ళు, చెవి, మెదడు కేంద్రాలు ఉత్తేజమవుతాయి. దానితో కళ్ళకు ఎదురుగా ఉన్న వ్యక్తిని మెదడు ఎక్కువ కాలం గుర్తుపెట్టుకోవడం. వాళ్ళ మాటల్ని చెవి గుర్తుంచుకోవడం జరుగుతుంది. అంటే మనం ఎవరికైనా చేతులు జోడించి నమస్కారం పెడితే వాళ్ళు మనకుఎక్కువ కాలం గుర్తుండిపోతారని అర్థం. నమస్కారం అనేది మన సంస్కృతి, సంప్రదాయాలకు అనాదిగా ప్రతీకగా నిలుస్తోంది. ఇది ఒక గౌరవసూచకం. తల్లిదండ్రులకు, గురువుకి, అతిథులకు.. అందరికంటే ముఖ్యంగా ఆ పరమాత్మకు నిత్యం నమస్కారం చేయాలి. మంచి నమస్కారం ఎలా ఉండాలంటే , మనసు నిండా గౌరవాన్ని నింపుకుని, వినయం, విధేయత ఉట్టిపడేలా అవతలివారి హృదయాన్ని తాకాలి. అందుకే నమస్కారానిది హృదయం భాష. సత్ప్రవర్తన అలవడాలంటే చెడును విస్మరించాలి. వినయ పూర్వకంగా నమస్కారం లేదా నమస్తే అని అనాలి. చూడగానే మనమేమిటో ఎదుటి వారికి తెలియదు. వినయాన్ని చాటుకోవాలంటే నమస్కారాన్ని అవతలి వారి హృదయాన్ని తాకేలా గౌరవంగా చేయాలి.

నమస్కారం చేసే పద్ధతులు:

- శివునకు, విష్ణువుకు నమస్కరించేటపుడు తల నుంచి 12 అంగుళాల ఎత్తున చేతులు జోడించి నమస్కరించాలి.

శివకేశవుల్లో ఏ భేదం లేదని చాటడానికి ఇది గుర్తు.

- హరిహరులకు తప్ప మిగతా దేవతలకు శిరసు మీద చేతులు జోడించి నమస్కరించకూడదు.
- గురువుకు నమస్కారం చేసేటప్పుడు ముఖానికి నేరుగా చేతులు జోడించి నమస్కరించాలి.
- తండ్రికి, ఇతర పెద్దలకు నోరుకు ఎదురుగా చేతులు జోడించాలి.
- తల్లికి నమస్కరించేటపుడు ఛాతికి ఎదురుగా చేతులు జోడించి నమస్కరించాలి.
- యోగులకు, మహానుభావులకు వక్ష స్థలం వద్ద చేతులు జోడించి నమస్కరించాలి.

సాష్టాంగ నమస్కారం

సాష్టాంగ నమస్కారం పురుషులు మాత్రమే చేయాలి. స్త్రీలు చేయకూడదు. పురుషులు తమ 8 అంగాలను అంటే వక్షస్థలం, నుదురు, చేతులు, కాళ్లు, కళ్లు భూమిపై ఆనించి నమస్కరించడం. స్త్రీలను సాష్టాంగ నమస్కారం ఎందుకు చేయకూడదని మన పెద్దలు చెప్పారంటే స్త్రీ ఉదరం నేలకు తగులుతుంది. ఆ స్థానంలో గర్భ కోశం ఉంటుంది. ఇలా చేయడం వల్ల గర్భకోశానికి ఏదైనా కీడు జరిగే అవకాశం ఉంది. అందుకే ఇతిహాసాల్లో, ధర్మశాస్త్రాల్లో స్త్రీలను మోకాళ్లపై ఉండి నమస్కరించాలని చెప్పారు. సాష్టాంగ నమస్కారము అంటే ఎనిమిది అంగాలతో నమస్కారము అని అర్థం. ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసా తథా పద్భ్యాం కరాభ్యాం జానుభ్యాం ప్రణామోష్టాంగ ఈరితః (ఉరసా అంటే తొడలు, శిరసా అంటే తల, దృష్ట్యా అంటే కళ్ళు, మనసా అంటే హృదయం, వచసా అంటే నోరు, పద్భ్యాం అంటే పాదాలు, కరాభ్యాం అంటే చేతులు, కర్నాభ్యాం అంటే చెవులు. ఇలా 8 అంగములతో కూడిన నమస్కారం చేయాలి)

ధర్మ పరిరక్షణే ధ్యేయంగా..
సంస్కృతిని కాపాడే లక్ష్యంగా..
మన ఔన్నత్యాన్ని పెంచేలా..
మన ఔచిత్యాన్ని చాటేలా..
తెలుగు చరిత్రలోనే తొలిసారి..
ధర్మం కోసం అక్షర తపస్సు చేస్తూ..
తెలుగు ప్రజల కోసం వస్తున్నది..

"ఋషి తెలుగు దినపత్రిక"

'కురుక్షేత్రం' అన్న పేరుతో..
సంపాదకీయాన్ని తీసుకొస్తున్నది
ఆసక్తి కలిగిన రచయితలు..
ధర్మ పరిరక్షకులు..
ఈ అక్షర యజ్ఞంలో
పాలుపంచుకోవాలని విజ్ఞప్తి.
కురుక్షేత్రం పేజీ కోసం తమ
వ్యాసాలు పంపి
మరింత మందికి జ్ఞానాన్ని
ప్రసాదించాలని వినతి.

కాపాడుకుందాం
మన దేశాన్ని!
మన ధర్మాన్ని!!

OWNED, PUBLISHED AND PRINTED BY **TIRUMALASHETTY RAMACHANDRA RAO**, PRINTED AT VAIBHAV ART PRINTERS, #11-5-419, RED HILLS, LAKADIKAPOOL, HYDERABAD500004, TELANGANA, PUBLISHED AT 6-1-628/4/7, MARKET ROAD, KHIRATABAD, HYDERABAD-4, TELANGANA EDITOR : **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NUMBER: APTEL/2008/26409, CELL: 9666711515, EMAIL: rhushinews@gmail.com